



# ప్రజాప్రశ్న

తెలుగు దినపత్రిక

సంపుటి: 4 సంచిక: 95, పేజీలు - 08

శనివారం, జులై 3, 2024 వెల: 5 రూ/.

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati





# జాబ్ క్యాలెండర్ విడుదల



- అసెంబ్లీలో జాబ్ క్యాలెండర్‌ను ప్రకటించిన భట్టి
- ఆయా ఉద్యోగాలకు నోటిఫికేషన్లు, పరీక్షల తేదీల ప్రకటన
- నోటిఫికేషన్లలోనే ఉద్యోగాల సంఖ్య పేర్కొంటామని స్పష్టం

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** గత బీఆర్ఎస్ ప్రభుత్వం దశాబ్దం పాటు అధికారంలో ఉన్నా, నిరుద్యోగులకు న్యాయం జరగలేదన్నారు తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగులకు న్యాయం చేయడంలో భాగంగా రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ ను ప్రక్షాళన చేసినట్లు పేర్కొన్నారు. తెలంగాణ అసెంబ్లీలో జాబ్ క్యాలెండర్ పై భట్టి విక్రమార్క కీలక ప్రకటన చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో రెండు సార్లు గ్రూప్ 1 ఎగ్జామ్ రద్దు అయిందని, ఉద్యోగాల భర్తీ ప్రక్రియ గందరగోళంగా మార్చారని ఆరోపించారు.

### గ్రూప్ 1 సజావుగా నిర్వహించాం

తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో సీనియర్ ఐఏఎస్ లతో రెండు కమిటీలు ఏర్పాటు చేసి, వారి సూచనల్ని తెలంగాణ ప్రభుత్వం అమలు చేసిందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. పాత గ్రూప్ 1 నోటిఫికేషన్ రద్దు చేసి, 60 కొత్త పోస్టులతో మొత్తం 563 పోస్టులకు కాంగ్రెస్ ప్రభుత్వం గ్రూప్ 1 నోటిఫికేషన్ విడుదల చేసింది. గ్రూప్ 1 ప్రిలిమినరీ ఎగ్జామ్ కు 3 లక్షల మంది హాజరుకాగా, పరీక్ష సజావుగా నిర్వహించి ఫలితాలు ప్రకటించామన్నారు. అక్టోబర్ 21 నుంచి 27 వరకు గ్రూప్ 1 మెయిన్స్ ఎగ్జామ్ నిర్వహించనున్నట్లు చెప్పారు.

### అభ్యర్థులు కోరడంతోనే గ్రూప్ 2 వాయిదా

'ఒక లక్షా 45 వేల 368 మంది హాస్టల్ వేల్ఫేర్ ఆఫీసర్ పరీక్షలకు, డివిజనల్ అకౌంట్స్ ఆఫీసర్ ఎగ్జామ్ కు 1 లక్షా 6 వేల 2 వందల 60 మంది హాజరుకాగా, విజయవంతగా నిర్వహించాం. 32 వేల 4 వందల 10 మందికి ఉద్యోగ నియామక ఉత్తర్వులు జారీ చేశాం. అదనంగా 13,500 ఉద్యోగ ఖాళీల భర్తీకి అనుమతులు ఇచ్చాం. 11 వేల 62 ఖాళీలతో

6లో ▶

# నాపై ఈడీ దాడులకు సిద్ధమయ్యారు

- రాహుల్ సంచలన కామెంట్స్



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** తనపై దాడి చేసేందుకు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ప్లాన్ చేస్తోందని రాహుల్ గాంధీ అన్నారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియా వేదికగా చేసిన పోస్టు వైరల్ అవుతోంది. లోక్‌సభలో తన చక్రవ్యూహం ప్రసంగం కొంతమందికి నచ్చలేదని రాహుల్ గాంధీ అన్నారు. ఈ నేపథ్యంలో త్వరలో తనపై ఈడీ దాడులకు సిద్ధమైనట్లు సమాచారం ఉందన్నారు. ఈడీతో సోదాలో చేయాలన్న ఆలోచనలో కేంద్రం ఉన్నట్లు ఆయన ఆరోపించారు. బడ్జెట్ పై ప్రసంగంలో భాగంగా రాహుల్ గాంధీ లోక్ సభలో చేసిన చక్రవ్యూహం వ్యాఖ్యల పైన రాజకీయంగా పెద్ద ఎత్తున చర్చ సాగింది. నాడు

6లో ▶

# ఒంటి గంట వరకు దుకాణాలు ఓపెన్

- అసెంబ్లీ వేదికగా పర్మిషన్ ఇచ్చిన సీఎం రేవంత్ రెడ్డి
- మద్యం దుకాణాలకు తప్ప అన్నింటికీ పర్మిషన్



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ అసెంబ్లీ వేదికగా సీఎం రేవంత్ రెడ్డి కీలక ప్రకటన చేశారు. కాగా హైదరాబాద్‌లోని వ్యాపారుల కోసం కూడా కీల ప్రకటన చేశారు. ఇక నుంచి హైదరాబాద్‌లో హొటళ్లు, దుకాణాలు ఒంటి గంట వరకు ఓపెన్ చేసి వ్యాపారాలు కొనసాగించుకోవచ్చని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. అయితే

6లో ▶

## అసెంబ్లీలో దానం కా ధమ్కీ

8లో ▶

## పెట్టుబడులతో వచ్చే సంస్థలకే

# భూ కేటాయింపులు

- సీఎం చంద్రబాబు అధ్యక్షతన సీఆర్డీఏ సమావేశం
- అమరావతిని సంపద సృష్టి కేంద్రంగా మార్చేవారికే భూకేటాయింపులు చేయాలని వెల్లడి
- జీవో నెం.207 ప్రకారమే సీఆర్డీఏ పరిధి ఉంటుందని స్పష్టీకరణ
- మంగళగిరి మున్సిపాలిటీలో కలిపిన గ్రామాలను వెనక్కి తీసుకురావాలని ఆదేశం

**అమరావతి (ప్రశ్న న్యూస్)** ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి విషయంలో సీఎం నారా చంద్రబాబు నాయుడు మరో కీలక నిర్ణయం తీసుకున్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో తగ్గించిన అమరావతి రాజధాని అభివృద్ధి ప్రాధికార సంస్థ (సీఆర్డీఏ) పరిధిని మళ్లీ పెంచాలని చంద్రబాబు నిర్ణయం తీసుకున్నారు. సచివాలయంలో

6లో ▶



## కేటీఆర్, హరీశ్ రావు సహ

# బీఆర్ఎస్ నేతల అరెస్ట్

- గన్ పార్క్ వద్ద ఉద్రిక్తత



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** గన్ పార్క్ వద్ద బీఆర్ఎస్ నేతలను పోలీసులు అరెస్ట్ చేశారు. మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్ రావు సహా పలువురిని అరెస్ట్ చేశారు. జాబ్ క్యాలెండర్ పేరిట అసెంబ్లీ సాక్షిగా నిరుద్యోగులను మోసం చేస్తున్నారని ఆరోపిస్తూ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు శుక్రవారం సాయంత్రం గన్ పార్క్ వద్ద ఆందోళనకు దిగారు. ఈ సమయంలో పోలీసులు, బీఆర్ఎస్ ఎమ్మెల్యేల మధ్య వాగ్వాదం జరిగింది. ఆ తర్వాత ఎమ్మెల్యేలను అరెస్ట్ చేసి బస్సుల్లో తరలించారు. అమరవీరుల స్తూపం వద్ద నిరసన తెలిపే హక్కు లేదా? ఇదేనా ప్రజాపాలన? అని ఎమ్మెల్యేలు ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి రెండు ఉద్యోగాలు కూడా ఇవ్వలేదని విమర్శించారు. రాహుల్ గాంధీ తెలంగాణకు వచ్చి ఇక్కడి యువతకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఇచ్చిన హామీ మేరకు రెండు లక్షల ఉద్యోగాలు ఇచ్చే వరకు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని వెంటాడుతామన్నారు. నిరుద్యోగులకు న్యాయం జరిగేదాకా వారికి అండగా నిలుస్తామన్నారు.

### జాబ్ క్యాలెండర్‌తో యువతను మభ్యపెడుతున్నారు

కాంగ్రెస్ ప్రభుత్వం జాబ్ క్యాలెండర్‌తో యువతను మభ్య పెడుతోందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేటీఆర్ విమర్శించారు. జాబ్ క్యాలెండర్‌లో పోస్టుల సంఖ్య పెట్టలేదంటూ అసెంబ్లీ ఎదుట ఉన్న గన్‌పార్క్ వద్ద బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ జాబ్ క్యాలెండర్ పై అసెంబ్లీలో చర్చించాలని

6లో ▶

## ధరణి ఇక నుంచి

# భూమాత

- సమస్యలన్నీ పరిష్కారం దిశగా తెలంగాణ సర్కార్ చర్చలు



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** ధరణి పోర్టల్ పేరును భూమాతగా మారుస్తూ రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది. ధరణి పోర్టల్ సమస్యలపై మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అసెంబ్లీలో మాట్లాడారు. ధరణీతో రైతులు తీవ్రంగా నష్టపోయారని ధరణీ చట్టం మూడు తలలతో మొదలై 33 తలలతో అవతరించిందన్నారు. అసెంబ్లీ ఎన్నికల ముందు భట్టి విక్రమార్క గారు ఆదిలాబాద్ నుంచి ఖమ్మం వరకు పాదయాత్ర చేసిన సమయంలో ఎక్కడికి వెళ్లినా ధరణీ సమస్యల గురించే ప్రజలు ఆయనకు వివరించారన్నారు. ధరణీని బంగాళఖాతంలో వేస్తామని రేవంత్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో చెప్పారని గుర్తు చేసారు.

### - బీఆర్ఎస్ పెద్దల కోసమే ధరణి చట్టం తెచ్చారు

ధరణి చట్టం ఇద్దరు వ్యక్తులు కూర్చుని చర్చించుకుని తెచ్చిన చట్టమని ధరణీతో సామాన్యులు అవస్థలు పడ్డారని పొంగులేటి తెలిపారు. ధరణీ వచ్చిన తరువాత ప్రతీ గ్రామంలో సమస్యలే ఉన్నాయన్నారు. అప్పటి సర్కార్ పెద్దలు ధరణీ పేరుతో ప్రజలకు దగా చేశారన్నది ముమ్మాటికి నిజమన్నారు. ధరణీ సమస్యలతో రైతులు రోడ్డున పడ్డారు. చెప్పులు అరిగేలా ఆఫీసుల చుట్టూ తిరిగినా సమస్యలు పరిష్కారం కాలేదని గుర్తు చేసారు. సాదా బైనామాలకు నోటిఫికేషన్ ఇచ్చి ధరణీలో ఆ కాలమే పెట్టలేదని

6లో ▶

# అమరావతిలో ఐఐటీ నిపుణులు

- నిలిచిపోయిన భవనాల పరిశీలన
- త్వరలో ప్రభుత్వానికి నివేదిక



**అమరావతి (ప్రశ్న న్యూస్)** ఆంధ్రప్రదేశ్ లో కూటమి ప్రభుత్వం వచ్చాక రాజధాని అమరావతి మళ్లీ పట్టాలెక్కుతోంది. రాజధాని అమరావతిలో అసంపూర్తిగా నిలిచిపోయిన నిర్మాణాల సామర్థ్యాన్ని అధ్యయనం చేసేందుకు ఐఐటీ నిపుణులు ఏపీకి వచ్చారు. 2014 నుంచి 2019 వరకు చంద్రబాబు హయాంలో అమరావతిలో నిర్మాణ పనులు చురుకుగా

6లో ▶

## చంద్రబాబు, వైఎస్సార్ హైదరాబాద్

# అభివృద్ధికి కృషి చేశారు

- రేవంత్ ఆసక్తికర వ్యాఖ్యలు




**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** హైదరాబాద్ నగరం అంశంపై సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ చారిత్రక కట్టడాలతో హైదరాబాద్ అద్భుత నగరంగా విలసిల్లిందన్నారు. హైదరాబాద్ ను రాబోయే వందేళ్ల అభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని హైడ్రాను ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు. భిన్నాభిప్రాయాలున్నప్పటికీ చంద్రబాబు, వైఎస్సార్ హైదరాబాద్ అభివృద్ధికి కృషి చేశారన్నారు అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ 'హైదరాబాద్‌లో చెరువులు ఆక్రమణకు గురయ్యాయి. అందుకే ఈ ఆక్రమణలను నియంత్రించే బాధ్యత హైడ్రా తీసుకుంటుంది. గతంలో గంటకు 2 సెం.మీ వర్ష పడటాన్ని దృష్టిలో పెట్టుకుని హైదరాబాద్ లో డ్రైనేజ్ వ్యవస్థ రూపొందించారు.
అయితే వాతావరణ మార్పులతో కుంభవృష్టి వరదలు వస్తున్నాయి. హైదరాబాద్ లో వర్షాల సమయంలోనూ సమస్యల శాశ్వత పరిష్కారానికి హైడ్రాను ఏర్పాటు

6లో ▶

# రెండుగా గ్రేటర్ విభజన

## - త్వరలో గ్రేటర్ సికింద్రాబాద్.?

- రెండు కార్పొరేషన్లుగా గ్రేటర్ హైదరాబాద్ నగరం
- జీహెచ్ఎంసీలోకి ఓఆర్ఆర్ సమీప ప్రాంతాలు
- ముందుగా మున్సిపాల్టీల్లో శివారు గ్రామాల విలీనం




**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** గ్రేటర్ హైదరాబాద్ నగరాన్ని రెండు మహానగర కార్పొరేషన్లు చేయాలని తెలంగాణ సర్కారు దాదాపు ఓ నిర్ణయానికి వచ్చింది. ఔటర్ రింగ్ రోడ్డు (ఓఆర్ఆర్) వరకు ఉన్న మున్సిపాల్టీలు, కార్పొరేషన్లు, కొన్ని గ్రామాలను బల్దియాలో కలిపి ఒకే కార్పొరేషన్ చేస్తే సాంకేతికంగా ఇబ్బంది ఎదురవుతుందని అధికారులు భావిస్తున్నారు.

6లో ▶

# ఎన్టీఏకు సుప్రీం చివాట్లు

- నీట్ పేపర్ లీక్‌పై సుప్రీంకోర్టు సమగ్ర తీర్పు
- రీటెస్ట్‌కు ఆదేశించకపోవడానికి కారణాలు వెల్లడి
- గందరగోళాన్ని నివారించాలని ఎన్టీఏకు ఆదేశం



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** నీట్ యూజీ 2024 పేపర్ లీకేజీ వ్యవహారంపై సర్వోన్నత న్యాయస్థానం సమగ్రమైన ఆదేశాలు వెలువరించింది. పరీక్షను రద్దు చేయాల్సిన అవసరం లేదని ఇటీవల తీర్పునిచ్చిన సీజేఐ జస్టిస్ డి.వై.చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం అందుకుగల కారణాలను వెల్లడించింది. ఈ సందర్భంగా నీట్ నిర్వహణలో లోపాలను ఎత్తిచూపిన అత్యున్నత న్యాయస్థానం నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్టీఏ) తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. పరీక్షల

6లో ▶

## పెండింగ్ భూ సమస్యలు సకాలంలో పరిష్కరించాలి.

**- అడిషనల్ కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాలు**



మంథని ( ప్రశ్న న్యూస్) మండలంలోని పెండింగ్ లో ఉన్న భూ సమస్యలను సకాలంలో పరిష్కరించాలని అడిషనల్ కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం అడిషనల్ కలెక్టర్ ఎలిగేడు తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి మండలంలో ఉన్న పెండింగ్



ధరణి సమస్యలు ,భూసేకరణ, వివిధ సర్టిఫికెట్ల జారి మొదలగు అంశాల పై రివ్యూ నిర్వహించారు ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ మండలంలో పెండింగ్ ఉన్న ధరణి దరఖాస్తులను ప్రణాళిక ప్రకారం పరిష్కరించాలని, క్షేత్రస్థాయిలో అవసరమైన ధ్రువీకరణ చేపట్టి పెండింగ్ దరఖాస్తులు పూర్తి చేయాలని అన్నారు. మీసేవ కేంద్రాల ద్వారా వివిధ సర్టిఫికెట్ల కోసం వచ్చిన దరఖాస్తులను సకాలంలో పరిశీలించి సంబంధిత సర్టిఫికెట్లు జారీ చేయాలని అడిషనల్ కలెక్టర్ సూచించారు. అనంతరం తహసిల్దార్ కార్యాలయ ఆవరణలో వన మహోత్సవం కార్యక్రమం కింద అడిషనల్ కలెక్టర్ మొక్కలు నాటారు. ఈ సమావేశంలో ఎలిగేడు మండల తహసిల్దార్ సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ చైర్మన్ ను సన్మానించిన ముదిరాజ్ సంఘం నాయకులు



మంథని ( ప్రశ్న న్యూస్) మంథని మున్సిపల్ చైర్ పర్సన్ పెంద్రి రమా సురేష్ రెడ్డిని బోయినపేట ముదిరాజ్ సంఘం నాయకులు ఘనంగా శాలువాతో సన్మానించి సత్కరించారు. శుక్రవారం మంథని మున్సిపల్ పరిధి బోయిన్ పేటలో ముదిరాజ్ సంఘం నాయకులు ఆత్మీయ సన్మానం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన మున్సిపల్ చైర్ పర్సన్ పెంద్రి రమా సురేష్ రెడ్డిని, మంథని మున్సిపల్ పాలకవర్గం సభ్యులను వారు ఘనంగా శాలువాతో సన్మానించి సత్కరించారు. అనంతరం ముదిరాజ్ సంఘం నాయకులు పలు సమస్యల పైన ఆమెకు వినతిపత్రం సమర్పించారు. ఆమె సానుకూలంగా స్పందిస్తూ, ముదిరాజు సంఘం నాయకుల సమస్యలను రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు దృష్టికి తీసుకు వెళ్తానని, సమస్యలు పరిష్కారమయ్యే దిశగా కృషి చేస్తానని ఆమె హామీ ఇచ్చారు. ముదిరాజ్ సంఘం నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ ఆమెకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ పాలకవర్గం సభ్యులు గుండా విజయలక్ష్మి పాపారావు, నక్క నాగేంద్ర శంకర్,వేముల లక్ష్మి సమ్మయ్య, కయితీ సమ్మయ్య. అధ్యక్షులు సబ్బని సమ్మయ్య, పోలు కనక రాజు,నాయకులు పోలు శివ, గుండా రాజు, కిరణ్ పోతార వేణి క్రాంతి కుమార్, మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అజీమ్ ఖాన్, ముదిరాజు సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## మంథని మున్సిపాలిటీ గా ఏర్పడి నేటికి ఆరేండ్లు

**- పూర్తి అయినా ఎక్కడ వేసిన గొంగడి అక్కడే**

**- అన్నట్టుగా ఉంది.ప్రజల కష్టాలు.పారిశుధ్య సమస్యలు.**





మంథని ( ప్రశ్న న్యూస్) మంథని మున్సిపాలిటీ పరిధిలోని ఉపాధి హామీ పనుల బంద్.పన్నుల భారం.ధ్రువీకరణ పత్రాల మంజూరుకు ఇబ్బందులు పేరుకుపోయిన సమస్యలు. పూర్తిస్తాయి పోస్టింగ్స్ లేక ఉత్సవ విగ్రహాల లాగా మారిన ఇంకా ఇంచార్జిల పాలన చేస్తున్న మున్సిపల్ అధికారులు.ఏ పని చేయాలన్న రాజకీయాల గ్రహణం.గత ప్రభుత్వ హయాంలో అటకెక్కిన అభివృద్ధి.కొత్తగా ప్రభుత్వం రాగానే మున్సిపాలిటీలో మొదలైన కోట్లాది నిధుల వరద..ఇప్పుడు మొదలైన అభివృద్ధి ప్రణాళికలు.స్వయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి గారే నిన్న నిండు సభలో మన జననేత, మంథని శాసనసభ్యులు, ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సభాముఖంగా పొగుడుతుంటే మంథని పట్టణంలో మాత్రం వారి ప్రణాళికలు పట్టించుకోకుండా మున్సిపల్ యంత్రాంగం అనుసరిస్తున్న తీరు పట్టణ అభివృద్ధి తిరోగమనంలో ఉందన్న విమర్శలు వినిపిస్తున్నాయి. దేవుడు వరమిచ్చినా పూజారికి కనికరం లేనట్టుగా స్వయంగా వారానికోసారి జిల్లా కలెక్టర్ ,అడిషనల్ కలెక్టర్ స్థానిక సంస్థల పాలన అధికారి స్వయంగా వచ్చి చూస్తున్న మంథనిలో పాలన పడకేసింది.!పారిశుధ్య వ్యవస్థ నిద్రపోతుంది. ఇప్పటికైనా ప్రస్తుతం ఉన్న మున్సిపల్ యంత్రాంగం పాత ప్రభుత్వ పాలన యంత్రాంగం తీరుగా కాకుండా మంత్రి సూచనల.ప్రణాళికల మేరకు పట్టణ అభివృద్ధిని పరుగులు పెట్టించేందుకు కొత్తగా వచ్చిన పాలక వర్గం, అధికారులు కృషి చేయాలని, ప్రజల సమస్యల పరిష్కారం కోసం దృష్టి సారించ కుండా ఉంటే పాలకులు మారిన ఇంకా పాత సీసాలో కొత్త సారాయిగా ఉందని ప్రజలు భావించే పరిస్థితి నెలకొనే ప్రమాదం ఉంది.

## పుట్టినరోజు కార్యక్రమంలో పాల్గొన్న బిట్టుపల్లి గ్రామ యువకులు



మంథని ( ప్రశ్న న్యూస్) బిట్టు పెల్లి గ్రామంలోని చెరుకు తోట రాజు 23వ పుట్టినరోజు సందర్భంగా పోగుల సదానందం మాజీ సర్పంచ్ కేకు కట్ చేసి యువకులతో సహా బర్త్డే శుభాకాంక్షలు తెలియజేసినారు ఈ కార్యక్రమంలోపోగుల మహేందర్, పిట్టల సమ్మయ్య ,తెల్సూర్ కుమార్ , ఏదండ్ల కుమార్, చెరుకు తోట భగత్, పోగుల సురేందర్ ,ఏల్పుల సురేష్ తొలిచూరి శంకరయ్య తదితరులు రాజును ఆశీర్వదించినారు.

## ఆడబిడ్డలను అడ్డం పెట్టుకొని బిఆర్ఎస్ రాజకీయాలు

**జిల్లా కాంగ్రెస్ నాయకులు బుడ్డ భాగ్యరాజ్**



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్ ) ఆడబిడ్డలను అడ్డం రాజకీయం చేస్తున్న బిఆర్ఎస్ పార్టీ అని.జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు బుడ్డ భాగ్యరాజ్ మరియు ఆర్ఎంపి%ఛ% పి.ఎం.పి డాక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు అప్సర్, గరిగే నర్సింగరావు అన్నారు. ముఖ్యమంత్రి మీద అనుచిత వ్యాఖ్యలు చేసిన.కే.టీ.ఆర్.కౌశిక్ రెడ్డి ఇద్దరినీ ఖండిస్తూ .ఈ సందర్భంగామాట్లాడుతూ. బా.రా.స.నాయకులురాజకీయ ప్రయోజనం తప్ప.తెలంగాణ ప్రజలకు ఒరగబెట్టిందేమీ లేదని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం చేసిన.రైతు రుణమాఫీ పై.చర్చ జరగకుండా.ప్రజా సమస్యలపై చర్చ జరగకుండా. చేస్తున్నారని అన్నారు.కౌశిక్ రెడ్డి.శేవా రాజకీయం ద్వారాఎమ్మెల్యేగా గెలిచి. విచ్చలవిడిగా మాట్లాడుతున్నాడని వారు అన్నారు. కాంగ్రెస్ పార్టీ. అధికారంలోకి వచ్చి ఎనిమిది మాసాలలోపేఇచ్చినటువంటి హామీలన్నీ అమలు చేస్తుందని జీర్ణించుకోలేక బిఆర్ఎస్ పార్టీ లేనిపోని ఆరోపణలు చేస్తుందనివారు అని తెలిపారు.బిఆర్ఎస్ పార్టీ తొమ్మిది సంవత్సరాలు అధికారంలో. ఉన్నప్పుడు ఒక్క మహిళకు కూడా మంత్రి పదవి ఇవ్వలేదనిగుర్తు చేశారు .ప్రజా సమస్యలపై.అసెంబ్లీలో చర్చ జరగకుండాప్రయత్నం చేస్తున్న. బిఆర్ఎస్ పార్టీ కుట్రనుప్రజలు గమనిస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు. తదితరులు పాల్గొన్నారు.

## భద్రాద్రి జిల్లా ఫోటోగ్రాఫర్స్ ఫ్రెండ్లీ క్రికెట్ టోర్నమెంట్ విజేత టేకులపల్లి



భద్రాద్రి బ్యూరో (ప్రశ్న న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఫోటో గ్రాఫర్స్ ఫ్రెండ్లీ క్రికెట్ టోర్నమెంట్ విజేతగా టేకులపల్లి మండల జట్టు విజయం సాధించింది. గత 3 రోజులుగా రామవరం సాధన క్రికెట్ గ్రౌండ్ లో జరుగుతున్న ఫోటో గ్రాఫర్స్ ఫ్రెండ్లీ క్రికెట్ టోర్నమెంట్ లో మొత్తం 13 జట్లు పాల్గొన్నాయి. భద్రాద్రి జిల్లా ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి వనచర్ల రామకృష్ణ ఆర్గనైజర్ ప్రేమ్, మాజీ జిల్లా అధ్యక్షులు మైలవరపు రామకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ టోర్నమెంట్ లో ప్రధమ , ద్వితీయ బహుమతి షీల్డ్ లను వైరా నియోజకవర్గ ఎమ్మెల్యే రాందాస్ నాయక్ అందించారు. గురువారం సెమీఫైనల్, ఫైనల్ మ్యాచ్ లు నిర్వహించగా ఫైనల్ మ్యాచ్ లో టేకులపల్లి, కొత్తగూడెం జట్లు తలపడగా టాస్ ఓడి మొదట బ్యాటింగ్ చేసిన టేకులపల్లి జుట్టు నిర్ణిత పది ఓవర్ల లో 63 పరుగులు చేయగా 64 పరుగుల విజయ లక్ష్యంతో బరిలోకి దిగిన కొత్తగూడెం జుట్టు పది ఓవర్లలో 49 పరుగులకు ఆల్ అవుట్ అయ్యారు. దీంతో టేకులపల్లి జుట్టు 15 పరుగుల తేడాతో విజయం సాధించింది. విజేతలకు జిల్లా అధ్యక్షులు కీసర సుధాకర్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి రాయ నారాయణ రెడ్డి, జిల్లా కన్వీనర్ పంపన రమేష్, స్థానిక నాయకులు మోరె భాస్కర్ రావు, వాసవి క్లబ్ కో కన్వీనర్ శ్రీనివాస్ (వాసు) జిల్లా ఉపాధ్యక్షుడు శోభన్ రావులు బహుమతులు అందజేశారు. రన్నర్స్ కి ప్రైజ్ మనీ రూపంలో పల్లపోతు వాసు పదివేల రూపాయలు, ఆర్కే స్టూడియో అధినేత వనచర్ల రామకృష్ణ విన్నర్స్ కి 15000 రూపాయలు నగదు బహుమతిగా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో భద్రాద్రి జిల్లాలోని వివిధ మండలాల అధ్యక్షులు, ఫోటో గ్రాఫర్స్, కొత్తగూడెం ఫోటో గ్రాఫర్స్ పాల్గొన్నారు.

## ఇచ్చిన మాట నిలబెట్టుకున్న పోలవరం ఎమ్మెల్యే శ్రీ చిర్రి బాలరాజు



పోలవరం( ప్రశ్న న్యూస్) జీలుగుమిల్లి మండలం ము లగాలంపల్లి గ్రామస్థుడైనా బల్లే రామకృష్ణ కు కొంతకాలం క్రితం రోడ్డు ప్రమాదం జరిగిన తరువాత మొదటిసారిగా గ్రామానికి వచ్చినప్పుడు కలిసి ఎమ్మెల్యే కి తనగోడు విన్నవించారు. దానికి స్పందించి ఎమ్మెల్యే 10,000/- రూపాయలు ఆర్థిక సహాయం అందిస్తానని మాట ఇచ్చారు. ఈ బిజీ షెడ్యూల్ దృష్ట్యా తనకి డబ్బులు అందలేదని తెలుసుకోను నిన్న రాత్రి ఇంటికి పిలిపించి మంచి మర్యాద చేసి 10,000/- రూపాయలు ఎమ్మెల్యే నాన్న చిర్రి.కృష్ణయ్య కొడుకు హర్షవర్ధన్ చేతుల మీదుగా బల్లే రామకృష్ణ కు అందించారు.

## మంద కృష్ణమాదిగ ఉద్యమ ఫలితమే ఎస్సీ వర్గీకరణ

**- ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ తీర్పుపై హర్షం**

**- మంద కృష్ణ మాదిగ: 30 ఏళ్ల ఎస్సీ వర్గీకరణ చరిత్ర ఇదీ**

**- మాదిగ ఎంప్లాయ్ ఫెడరేషన్ ఉపాధ్యాయుల తోళ్ల నారాయణ**

**- ఓజిలి లో మాదిగ ఎంప్లాయ్ ఫెడరేషన్ఆధ్వర్యంలో సంబరాలు**

**- మంద కృష్ణమాదిగ చిత్రపటాలకు పాలాభిషేకం**



ఓజిలి ( ప్రశ్న న్యూస్) ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ ముప్పై ఏళ్లుగా చేసిన నిరంతర పోరాట ఫలితమే ఎస్సీ వర్గీకరణ అనిఎస్సీ ఉప కులాలను ఏబీసీడీలుగా వర్గీకరించాలని గత 30 ఏళ్ల ఉద్యమ లక్ష్యం సుప్రీం కోర్టు తీర్పుతో నెరవేరిందని ఎస్సీ వర్గీకరణ కోసం మంద కృష్ణమాదిగ నాయకత్వంలో సాగిన పోరాటానికి న్యాయం జరిగిందనిఎమ్మార్పీఎస్ ఉద్యమానికి ఊపిరి పోసిన ఘనత మంద కృష్ణ మాదిగకే దక్కుతుందని మాదిగ ఎంప్లాయ్ ఫెడరేషన్ ఉద్యోగస్తులు తోళ్ల.నారాయణ, పారి చర్ల వెంకటరమణయ్య, కంటేపల్లి .చెంచు కృష్ణయ్య , ఓజిలి చంద్రయ్య,అన్నారు. వారి ఆధ్వర్యంలో శుక్రవారం ఓజిలి మండలం లోని బస్టాండ్ సమీపంలో డాక్టర్ బీఆర్.అంబేడ్కర్, జగ్జీవన్‌రామ్ చిత్రపటాలకు పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఆనంతరం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ ఫ్లెక్సీకి పాలాభిషేకం చేశారు.ఆనంతరం ఆనందంతో డప్పులు వాయిస్తూ టపాసులు కాలుస్తూ, కేకును కట్ చేసి సంబరాలు చేసుకున్నారు.సుప్రీం కోర్ట్ తీర్పుపై హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ల ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ న్యాయమేనని సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పుతో మాదిగలంతా సంతోషం వ్యక్తం చేస్తున్నామని, ఎన్డీఏ కూటమి ప్రభుత్వంలో చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఈ తీర్పు రావడంఅభినందనీయమన్నారు.ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పుపై మాదిగ వర్గీయులు ఆనందోత్సాహాలు వ్యక్తం చేశారు అని అన్నారు.ఈ విజయంతో మాదిగ ఉపకులాలు ముందడుగు వేస్తాయంటూ ఆనందం వ్యక్తం చేశారు.మూడు దశాబ్దాలుగా మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో చేస్తున్న పోరాట ఫలితం అన్నారు. మాదిగలకు న్యాయం జరుగుతుందని, ఈ తీర్పుతో అణగారినవర్గాలకు న్యాయం జరిగిందన్నారు.లక్షలాది మంది మాదిగలకు, 59 ఉప కులాలకు మేలు జరగబోతుందని తెలిపారు. ఎస్సీ, ఎస్టీల్లోని నిజమైన పేదలకు రిజర్వేషన్ ఫలితాలు అందుతాయనే భావనతో తాము ఏకీభవిస్తున్నట్లు చెప్పారు. సుప్రీం కోర్టు తీర్పును ఆంధ్రప్రదేశ్ , తెలంగాణ ప్రభుత్వాలు అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు తిరుపతి పార్లమెంట్ ఎస్సీ సెల్ కార్యనిర్వాహణ కార్యదర్శి నన్నూరు వెంకటేశ్వర్లు, నీరుపాక వెంకటేశ్వర్లు, చెంగయ్య, తిరుపాలయ్య,రాగయ్య, పెంచలయ్య, ఓజిలిరమణయ్య, సిద్దయ్య ,దేవరపాటి .వెంకయ్య విష్ణు, నాగయ్య, నాగురయ్య, పండ్లూరు రమణయ్య, ఓజిలి కిష్టయ్య, దేవరపాటి శ్రీనివాసులు, ఓజిలి పెంచలయ్య, ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## జోగులాంబ అమ్మ వారిని దర్శించుకున్న మాజీ జెడ్పి చైర్ పర్సన్ సరిత



అలంపూర్(ప్రశ్న న్యూస్) జోగులాంబ గద్వాల జిల్లా దక్షిణ కాశీ 5వ శక్తిపీఠం శ్రీ జోగులాంబ బాలబ్రహ్మేశ్వర స్వామి ఆలయాన్ని శకంబరీ అలంకరణ నను శుక్రవారం మాజీ జెడ్పి చైర్ పర్సన్ సరిత దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థప్రసాదాలు స్వీకరించారు.వీరి వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు మధుసూదన్ బాబు లత్తిపురం వెంకట్రామిరెడ్డి రెడ్డి అలంపూర్ వెంకటేష్, గోనుపాడు శ్రీనివాస్ గౌడ్, అల్వాల రాజశేఖర్ నాగేంద్ర యాదవ్, జమ్మిచేడు ఆనంద్ కృష్ణమూర్తి రామకృష్ణ, జగదీష్, ఆనంద్ గౌడ్, కొటేష్, క్రాంతి, నారాయణ, శ్రీనివాసులు, గోపాల్, ఆనంద్, నందిన్నె వెంకటేష్ నాయుడు, రాఘవేంద్ర, శ్రీనివాస్ గౌడ్, కపట్రాల వెంకట్రాములు, వీరన్న,ప్రహ్లాద్ ఎల్కూర్ తిమ్మప్ప నర్సింహులు, జంగం శేఖరయ్య బంగి నవీన్ తదితరులు ఉన్నారు

## ఉపాధ్యాయులు బయలుదేరే బస్సులను జెండా ఊపి ప్రారంభించిన జిల్లా కలెక్టర్




గద్వాల(ప్రశ్న న్యూస్)ఇటీవల పదోన్నతులు పొందిన ఉపాధ్యాయులతో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ముఖాముఖీ కార్యక్రమానికి జిల్లా నుండి విద్య శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పదోన్నతులు పొందిన ఉపాధ్యాయులు బయలుదేరే బస్సులను జెండా ఊపి ప్రారంభించిన జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్.శుక్రవారం హైదరాబాదులోని ఎల్బీ స్టేడియం లో పదోన్నతులు పొందిన ఉపాధ్యాయులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖాముఖీ సమావేశం ఏర్పాటు చేసిన సందర్భంగా శుక్రవారం ఉదయం జోగులాంబ గద్వాల జిల్లా విద్య శాఖ పరిధిలో మొత్తం 360 మంది ఉపాధ్యాయులు జిల్లా ఐ డి ఓ సి కార్యాలయం నుండి తొమ్మిది (9 ) ప్రత్యేక బస్సుల్లో అందరు హైదరాబాద్ కి వెళ్తున్నట్లు కలెక్టర్ బి .యం. సంతోష్ తెలిపారు.

ఈ కార్యక్రమం లో అదనపు కలెక్టర్ నర్సింగ రావు జిల్లా విద్య శాఖ అధికారి ఇందిరా ఈ.డి ఎస్. సి రమేష్ బాబు, జిల్లా క్రీడా అధికారి బి.ఎస్ ఆనంద్ ఎం.ఈ.ఓ సురేష్, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు

# సుప్రీంకోర్టు తీర్పు చరిత్రాత్మకం

## - ప్రజాహితం యాత్రికుడు సంత్ పొన్నాల గౌరీశంకర్



కూకట్ పల్లి (ప్రశ్న న్యూస్) మందకృష్ణ మాదిక 30 సంవత్సరాల సుదీర్ఘ పోరాటల ఫలితంగా సుప్రీంకోర్టు తీర్పు ద్వారా ఎస్సీ వర్గీకరణకు న్యాయం జరిగిందని, ఈ తీర్పు చరిత్రాత్మకమైనదని నిత్య అన్వేషి, ప్రజాహితం యాత్రికుడు అలుపెరుగని బాటసారి, జ్ఞాన బిక్ష పాత్రతో జీవిస్తున్నా, ఆద్యత్మీక వేత్త, సామాజిక వేత్త, తెలుగు భాషోద్యమ వేత్త, ప్రజా జర్నలిస్టు సంత్ స్వామి పొన్నాల గౌరీశంకర్ అన్నారు. ఎస్సీ వర్గీకరణపై గురువారం డిల్లీలో వెల్లడించిన సుప్రీంకోర్టు తూర్పు చరిత్రత్మాకమైనదని స్వామి పొన్నాల గౌరీశంకర్ హర్మం వ్యక్తం చేశారు. మాదిగల పోరాటల ఫలితంగా ఎస్సీ వర్గీకరణకు న్యాయం జరిగిందని కొనియాడరు. ఎన్ని కష్టాలు ఎదురైనా సహనం కోల్పోకుండా,పట్టుదలతో పోరాడిన మాదిగ నేతలకు, మందా కృష్ణ మాదిగకు, ఆయనకు సహకరించిన ఉద్యమ నేతలకు పేరు పేరున హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ న్యాయమైన ఉద్యమానికి పూర్తిస్థాయిలో సహకరించిన దేశ ప్రధానమంత్రి నరేంద్రమోదీ మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యానాయుడు, కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి, రాష్ట్ర బిజేపి అధ్యక్షుడు జి. కిషన్ రెడ్డి, కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ రాజ్య సభ సభ్యులు కోవా లక్ష్మన్, జాతీయ నాయకులు తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల సహా ఇంచార్జ్ పొంగులేటి సుధాకర్ రెడ్డి తదితరులకు హృదయపూర్వక ధన్యవాదాలు పొన్నాల గౌరీశంకర్ తెలిపారు.

# బస్తీలలో వీధి కుక్కలను నియంత్రణకు చర్యలు తీసుకోవాలి

## - బాధితులను పరామర్శించిన ఎమ్మెల్యే కృష్ణారావు



కూకట్ పల్లి (ప్రశ్న న్యూస్) కూకట్ పల్లి నియోజకవర్గం బాలానగర్ డివిజన్ పరిధిలోని రాజుకాలనీలో వీధి కుక్కలు కుక్కల స్వైర విహారం చేస్తున్నాయని, ఈ విషయంలో సర్కిల్ అధికారులు ఏమాత్రం పట్టించుకోవడంలేదని స్థానిక ప్రజలు కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు దృష్టికి తీసుకెళ్లారు. ఈ మేరకు స్థానిక కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి తో కలిసి 24 మంది పిల్లలను , వృదులను కాటేసిన కుక్కల బాధిత కుటుంబాలను గురువారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృష్ణారావు మాట్లాడుతూ హైదారాబాద్ నగరంలో కుక్కలు విపరీతంగా పెరిగిపోయాయని, అధికారులు మాత్రం అంటి ముట్టనట్లు గా వ్యవహరిస్తున్నారని, రోజు ఎక్కడో ఒకచోట పిల్లలు వృద్దులు మహిళలపై కుక్కలు దాడులు చేసి గాయపరుస్తున్నాయ అన్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులు వెటర్నరీ ఆసుపత్రికి కుక్కలను తీసుకు వెళ్ళి తిరిగి అక్కడే వదిలేస్తున్నారని, వాటిని చూర ప్రాంతాలకు తీసుకెళ్లి వదిలేయాలని తెలిపారు. ప్రభుత్వం, అధికారులు పట్టించు కోకపోవడంతో బస్తీలలో ప్రజలపై కుక్కల దాడులు పునరావృతం అవుతున్నాయని, వాటిని జీహెచ్ఎంసీ నియంత్రించాల్సిన బాధ్యత తీసుకోవాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి , మంత్రులు సైతం హైదారాబాద్ కుక్కలపై కమిటీ వేసి చర్యలు తీసుకోవాలని, హాస్పటల్ కు తీసుకెళ్లిన కుక్కలకు ట్రీట్మెంట్ చేసి తీసుకురావాలి, లేకుంటే ప్రజలు ఇబ్బందులు పడుతారని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు తెలిపారు.

# బాలానగర్ లో బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసిన కాంగ్రెస్ నాయకులు

## - జిల్లా ఎస్సీ సెల్ వైస్ ఛైర్మన్ మదన్ మోహన్



కూకట్ పల్లి (ప్రశ్న న్యూస్) కూకట్ పల్లి సర్కిల్ బాలానగర్ డివిజన్ పరిధిలోని ప్రధాన రహదారిపై ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా సుప్రీంకోర్టు ధర్మాసనం తీర్పు ఇచ్చిన శుభ తరుణంలో కూకట్ పల్లి నియోజకవర్గం బాలానగర్ లో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్. బి. ఆర్. అంబేద్కర్ విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మేడ్చల్-మల్కాజ్ గిరి జిల్లా ఎస్సీ సెల్ వైస్ ఛైర్మన్ మదన్ మోహన్, కూకట్ పల్లి ఎ బ్లాక్ ఎస్సీ సెల్ వైస్ ఛైర్మన్ జల్లా శివలు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ కోసం 30 ఏళ్లకు పైగా జరుగుతున్న సుప్రీం తీర్పు ఎంతో ఉపశమనం కల్పించిందన్నారు. వర్గీకరణ పై రాష్ట్రాలకు అధికారం ఉందని, సుప్రీంకోర్టు వెలువరించిన తీర్పు విలువరించిన నేపథ్యంలో తెలంగాణలో మాదిగ ఉపకులాల ప్రజలకు ఆకాంక్షలకు అనుగుణంగా తగిన నిర్ణయం తీసుకుని పనిచేస్తుందన్నారు. విద్యా ఉద్యోగ రంగాలలో సమాన అవకాశాలు కల్పించేలా వ్యవస్థలు పని చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కొండకింది పుష్పారెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మన్ లక్ష్మయ్య, జిల్లా ఎస్సీ సెల్ కన్వీనర్ ముకేందర్, కన్వీనర్ ప్రకాష్, పులి శ్రీకాంత్ పటేల్, చంద్రశేఖర్, యువజన కాంగ్రెస్ నాయకుడు భరత్, అనిల్, కమల్, మరియు ఎస్సీ సెల్ మహిళా నాయకు రాల్చు సాయి భారతి, రేణుక, విజయ కుమారి, శ్వేత, పద్మావతి, నాగేంద్రమ్మ, మరియు కాంగ్రెస్ పార్టీ అభిమానులు పాల్గొన్నారు.

# మల్లన్న సన్నిధిలో హుండీల లెక్కింపు



శ్రీశైలం ( ప్రశ్న న్యూస్)హుండీల లెక్కింపు ద్వారా దేవస్థానానికి రూ. 3,31,70,665/-లు నగదు రాబడిగా లభించింది.కాగా ఆలయ హుండీల రాబడిని భక్తులు గత 29 రోజులలో ( 04.07.2024 నుండి 01.08.2024 వరకు) సమర్పించడం జరిగింది. అలాగే ఈ హుండీలో 127 గ్రాముల బంగారం, 4 కేజీల 400 గ్రాముల వెండి లభించాయి. అదేవిధంగా 489 యుఎస్ఏ డాలర్లు, 4445 - యూ.ఏ.ఈ దిర్హమ్సు, 5,00,000 వియత్నాం డాంగ్సు, 90 - థాయిలాండ్ భట్స్, 108 - కత్తార్ రియాల్స్, 1- మలేషియా రింగిట్స్, 15 %-% సౌదీ అరేబియా రియాల్స్, 20 ఇంగ్లాండు పౌండ్సు, 2- సింగపూర్ డాలర్లు, 5 %-% యూరోలు మొదలైన విదేశీ కరెన్సీ కూడా ఈ హుండీల లెక్కింపులో లభించాయి.పటిష్టమైన భద్రతా ఏర్పాట్ల మధ్య సీసీ కెమెరాల నిఘాతో ఈ లెక్కింపును చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమములో కార్యనిర్వహణాధికారి డి.పెద్దిరాజు, డిప్యూటీ కార్యనిర్వహణాధికారిణి రవణమ్మ, పలువురు శాఖాధిపతులు, ఆయా విభాగాల పర్యవేక్షకులు, సిబ్బంది, శివసేవకులు తదితరులు పాల్గొన్నారు.

# మారిపోనున్న భాగ్యనగరం రూపురేఖలు

- హైదరాబాద్‌లో లండన్ తరహా ఐకానిక్ టవర్
- మీర్ ఆలంలో 'హైదరాబాద్ ఐ' పేరుతో టవర్
- మీర్ ఆలం చెరువుపై సస్పెన్షన్ బ్రిడ్జ్ నిర్మాణం



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ అసెంబ్లీ వేదికగా సీఎం రేవంత్ రెడ్డి కీలక ప్రకటనలు చేశారు. ఈ క్రమంలోనే హైదరాబాద్‌లో మరో ఐకానిక్ నిర్మాణం చేపట్టనున్నట్టు ప్రకటించారు. మీర్ ఆలం చెరువు మీద 2.6 కిలో మీటర్ల పొడవుతో ప్రపంచంలోనే ది బెస్ట్ బిడ్జుల్లో ఒక్కటిగా సస్పెన్షన్ బ్రిడ్జ్ నిర్మించనున్నట్టు సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. దాని ప్రణాళికలు కూడా సిద్ధమయ్యాయన్నారు. నెల రోజుల్లో ఆ ప్రాజెక్టుకు సంబంధించిన డిటెయిల్స్ ఇస్తామని తెలిపారు. బెంగళూరు హైవే నుంచి పీవీ నర్సింహా రావు ఫ్లైఓవర్ వరకు ఈ సస్పెన్షన్ బ్రిడ్జ్ నిర్మించేందుకు ప్రణాళికలు రచించినట్టు తెలిపారు. మీర్ ఆలం ప్రాంతంలో జూపార్క్ కూడా ఉందని.. అక్కడికి పిల్లలతో పాటు రకరకాల ప్రాంతాల నుంచి చాలా మంది సందర్శకులు వస్తారని గుర్తు చేశారు. అంతేకాకుండా లండన్‌లో ఉన్న 'లండన్ ఐ' లాంటి టవర్‌ను మీరాలం చెరువులో నిర్మించనున్నట్టు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. 'హైదరాబాద్ ఐ' పేరుతో ఈ టవర్‌ను నిర్మిస్తామని అక్కడి నుంచి చూస్తే నగరంలోని అందాలన్ని కన్పించేలా అద్భుతమైన టవర్ నిర్మించనున్నట్టు వివరించారు. నగరానికి నిజమైన అభివృద్ధి చేసేందుకు తమవంతు కృషి చేస్తామని.. సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. రాజకీయ పార్టీల మధ్య ఎన్ని వైరుధ్యాలున్నా పట్టించుకోకుండా.. నగరాభివృద్ధి కోసం అందరిని కలుపుకుని పోతామన్నారు. ఆ కాలంలో టీడీపీకి, కాంగ్రెస్ పార్టీకి మధ్య ఎన్ని వైరుధ్యాలున్నా నగరాభివృద్ధి చేసినందుకే ఈరోజు హైదరాబాద్‌కు అంతర్జాతీయ గుర్తింపు వచ్చిందన్నారు. తాను విదేశీ పర్యటనకు వెళ్తున్నానని అందులో భాగంగా కొరియా, అమెరికాలో కూడా కొన్ని ప్రాంతాలు సందర్శించనున్నట్టు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. అక్కడ సందర్శించి అలాంటివి ఇక్కడ ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలన్నది, ఏ రకంగా పెట్టుబడులు తీసుకురావాలన్నది కూడా కృషి చేస్తామని తెలిపారు. తమకు ఉన్న అనుభవాలే కాకుండా.. అనుభవాలున్న గొప్పవారి దగ్గరి నుంచి సలహాలు సూచనలు తీసుకుని హైదరాబాద్ అభివృద్ధి కోసం, గ్రీన్ తెలంగాణ 2050 కోసం మాస్టర్ ప్లాన్ సిద్ధం చేస్తునట్టు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. హైదరాబాద్ నగరాన్ని కులీ కుతుబ్ షాహీ మొదలుపెట్టాడని సికింద్రాబాద్ నగరాన్ని బ్రిటీషర్లు కట్టారని సైబరాబాద్ నగరాన్ని వైఎస్ రాజశేఖర్ రెడ్డి, చంద్రబాబు నాయుడు కట్టారని.. ఈ మూడు నగరాల తర్వాత వచ్చేదే ఫోర్త్ సిటీ అని తెలిపారు. ముచ్చర్ల, బేగర్ కంచలోనే ఈ ఫోర్త్ సిటీ వస్తుందని దాన్నే "ఫ్యూచర్ సిటీ ఆఫ్ హైదరాబాద్" అంటారని తెలిపారు. ఈ క్రమంలో చాలా మంది శాసన సభ్యులు ఎన్నో విలువైన సలహాలు ఇచ్చారని వాటన్నింటినీ తీసుకుని నగరాభివృద్ధి చేయనున్నట్టు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు.

# తెలంగాణ మా చేతుల్లో లేదు , టీచర్ల చేతిలోనే ఉంది : రేవంత్ రెడ్డి

(తేజావ్యాస్ బెస్త - ప్రశ్న న్యూస్ స్టేట్ బ్యూరో)







తెలంగాణ భవిష్యత్ ప్రభుత్వ టీచర్ల చేతుల్లోనే ఉందని ముఖ్యమంత్రి తెలిపారు. ఈ మేరకు ఎల్బీ స్టేడియంలో ప్రభుత్వ ఉపాధ్యాయులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు.

ఉద్యమ ఆకాంక్షలకు అనుగుణంగా విద్యా వ్యవస్థను సమున్నతంగా తీర్చిదిద్దాలని ప్రజాప్రభుత్వం సంకల్పం తీసుకుందని చెప్పారు.

విద్యా వ్యవస్థలో మార్పు అనే యజ్ఞానికి ఉపాధ్యాయులంతా సహకరిస్తారనే విశ్వాసం తనకు ఉందని సీఎం తెలిపారు.

### 35 వేల మందికి ప్రమోషన్ ...

దశాబ్దాల తర్వాత రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 35 వేల మంది టీచర్లకు ప్రమోషన్లు, బదిలీల ప్రక్రియ విజయవంతంగా పూర్తయిన నేపథ్యంలో హైదరాబాద్ ఎల్బీ స్టేడియం వేదికగా టీచర్లతో ముఖ్యమంత్రి ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు.

### విద్యకే ప్రజా ప్రభుత్వం అధిక ప్రాధ్యానత...

ప్రజా ప్రభుత్వం విద్యా రంగానికి అధిక ప్రాధాన్యం ఇస్తోందని సీఎం చెప్పారు. ఈ ఏడాది మొత్తం బడ్జెట్ లో 7.3 శాతం, అంటే సుమారు 21 వేల కోట్ల రూపాయలను విద్యా శాఖకు కేటాయించామని ముఖ్యమంత్రి గుర్తు చేశారు. ప్రభుత్వ రంగంలో దాదాపు 30 వేల స్కూళ్లకు గానూ 26 లక్షల మంది విద్యార్థులుంటే, ప్రైవేటు రంగంలో మాత్రం 10 వేల స్కూళ్లలోనే ఏకంగా 33 లక్షల మంది విద్యార్థులు ఉండటంపై ఉపాధ్యాయులు ఆలోచన చేయాలని హితోపదేశం ఇచ్చారు. వ్యవస్థలోని లోపాలను సరిదిద్దుకుంటూ ప్రభుత్వ పాఠశాలలను బాగు చేసుకునే ప్రక్రియను ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. అయితే అందుకు అవసరమైన సహకారం ప్రభుత్వం నుంచి ఎల్లప్పుడూ ఉంటుందని సీఎం భరోసా ఇచ్చారు.

### ఆ స్కూళ్లకు ఫ్రీ కరెంట్ ఇస్తాం ...

రైతులు, పేద కుటుంబాలకు ఇస్తున్నట్లే రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు ఉచిత కరెంటు అందిస్తామని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.అలాగే స్కూళ్లలో పారిశుధ్య నిర్వహణ బాధ్యతను కూడా మహిళా సంఘాలకు అప్పగించి, ఏటా రూ.79 కోట్ల నిధులను కూడా కేటాయించినట్లు సీఎం రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. తులసివనం లాంటి తెలంగాణలో గంజాయి మొక్కలను పీకేసే పని పాఠశాలల్లోనూ జరగాలని టీచర్లకు ముఖ్యమంత్రి సూచించారు. విద్యార్థులు పక్కదారులు పట్టకుండా చదువులతోపాటు స్పోర్ట్స్ యాక్టివిటీలను పెంచేలా ప్రణాళికలు రూపొందించామన్నారు. ఇదే సమయంలో నైపుణ్యం పెంచడానికి స్కిల్ యూనివర్సిటీని కూడా ఏర్పాటుచేస్తున్నామని సీఎం తెలిపారు. గవర్నమెంట్ బడికి పోవడానికి గర్వపడేలా పరిస్థితులను తీసుకురావాలని టీచర్లకు ముఖ్యమంత్రి నిర్దేశం చేశారు. కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ప్రొఫెసర్ కోదండరాం, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి గారు, ప్రభుత్వ సలహాదారులు, అధికారులు పాల్గొన్నారు.

# అఖిల భారత ఓబీసీ సమావేశం పోస్టర్ రిలీజ్

## ఈనెల 7న అమృత్సర్ లో బీసీ సమావేశాలు

## హాల్లో బీసీ చలో అమృత్సర్ అంటున్న బీసీ సంఘాలు

## భారీగా తరలిరావాలని పిలుపు ఇచ్చిన మణిమంజరి సాగర్



సికింద్రాబాద్ ( ప్రశ్న న్యూస్ హాలో బీసీ చలో అమృత్సర్ అని రాష్ట్ర బీసీ మహిళా సంక్షేమ సంఘం పిలుపునిచ్చింది. ఈ మేరకుఆగస్టు 7న అమృత్సర్లో జరగనున్న అఖిల భారత జాతీయ ఓబీసీ 9వ మహాసభ పోస్టర్ ను తెలంగాణ రాష్ట్ర బీసీ మహిళ సంక్షేమ సంఘం కార్యవర్గం ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజ్ వద్ద ఆవిష్కరించింది. ఈ మేరకురాష్ట్ర అధ్యక్షురాలు బర్ల మణిమంజరి



సాగర్ మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి దేశవ్యాప్తంగా బీసీలందరూ పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాల్సిందిగా కోరారు. తార, సంధ్య, స్వర్ణ , గౌతమి , సుజాత , విజయ లక్ష్మి , సరిత , వాణి, మీనా , రేణుకా , పద్మావతి , రాజేశ్వరి , వర లక్ష్మి , లావణ్య తదితరులు హాజరయ్యారు .

# సుప్రీం కోర్టు తీర్పుతో మారనున్న మాదిగ జాతి బ్రతుకులు



వెంకటాపురం నూగూరు(ప్రశ్న న్యూస్) సుప్రీంకోర్టు తీర్పు పట్ల వర్షం వ్యక్తం చేస్తూ, ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలో శుక్రవారం మాదిగ జేఏసీ ఆధ్వర్యంలో, హర్ష ం వ్యక్తం చేస్తూ పరస్పరం మిఠాయిలు పంపిణీ చేసుకున్నారు. ఎస్సీల ఉమ్మడి రిజర్వేషన్ల వర్గీకరణ విషయంలో సుప్రీంకోర్టు తీర్పును హర్షిస్తూ , వెంకటాపురం మాదిగ జేఏసీ మండల అధ్యక్షులు తోకల అంజి ఆధ్వర్యంలో, మాదిగ జేఏసీ వ్యవస్థాపకులు, డాక్టర్ పిడమర్తి రవి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మాదిగ జేఏసీ ములుగు జిల్లా ఉపాధ్యక్షులు యాసం రమేష్ మాట్లాడుతూ, 30 ఏళ్ళ మాదిగల సుదీర్ఘ న్యాయపోరాటానికి, భారత అత్యున్నత న్యాయస్థానం ( సుప్రీం కోర్ట్ ) తీర్పుతో మాదిగల చీకటి బ్రతుకుల్లో వెలుగు రేఖలు ప్రసరించనున్నాయి. ఉమ్మడి రిజర్వేషన్లను వర్గీకరించాలని మొదలుపెట్టిన పోరాటం సుప్రీంకోర్టు తీర్పుతో విజయ తీరాలకు చేరింది. మాదిగ జేఏసీ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో, అత్యధిక జనాభా గలిగిన మాదిగలకు 12 శాతం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేస్తుంది. రాష్ట్ర ప్రభుత్వాలకు ఎస్సీల రిజర్వేషన్లను వర్గీకరించుకునే అధికారం ఉందని, చెప్పడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణలో మాదిగలకు 12 శాతం రిజర్వేషన్ కావాలని డాక్టర్ పిడమర్తి రవి నాయకత్వంలో మాదిగ యువత దశాబ్దాల కాలంగా పోరాటం చేస్తున్నారు. గత ప్రభుత్వం నిర్వహించిన సమగ్ర కుటుంబ సర్వే ఆధారంగా ఎస్సీలలో జనాభా దామాషా ప్రకారం ఎవరి కులం జనాభా ఎంత ఉంటే వారికి అంత వాటా దక్కాలని మాదిగలకు 12 శాతం రిజర్వేషన్ సాధించే వరకు మాదిగ ఉద్యమం కొనసాగిస్తుందని తెలిపారు. ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి ఎస్సీ వర్గీకరణకు ముందుంటామని, అసెంబ్లీలో ప్రకటించడం పట్ల మాదిగ జాతి పక్షాన కృతజ్ఞతలు తెలియజేస్తూ, మాదిగలకు 12 శాతం రిజర్వేషన్ రేవంత్ రెడ్డి నాయకత్వంలో అందించాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాదిగ జేఏసీ మండల అధ్యక్షులు తోకల అంజి, చెన్నం గౌతమ్, చెన్నం రమేష్, పేట రమేష్, కోగిల ప్రవీణ్, కోగిల సమ్మయ్య, వేల్పుల శివాజీ, తోకల నవీన్, రమేష్, కోగిల నాగార్జున్, తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ అంటే ఏమిటి...?

## - ఎల్ఓసి అంటే ఏమిటి..? అనేవి ఇప్పుడు తెలుసుకుందాం

సీఎం రిలీఫ్ ఫండ్ దరఖాస్తులను ఇక నుండి ఆన్‌లైన్‌లో మాత్రమే స్వీకరించనున్న ప్రభుత్వంసీఎం రిలీఫ్ ఫండ్ వేరు, ఎల్ఓసి (లెటర్ ఆఫ్ క్రెడిట్) వేరు. ఇప్పుడు వాటి గురించి అవగాహన కోసం తెలుసుకుందాం... సీఎం రిలీఫ్ ఫండ్ :-సీఎం రిలీఫ్ ఫండ్ అంటే ఏదైనా వైద్య చికిత్స, ఆపరేషన్ మొదలగునవి (హాస్పిటల్లో కనీసం ఒక్క రోజైనా అడ్మిట్ అయి ఉండాలి) చేయించుకున్నప్పుడు, హాస్పిటల్ వారిచ్చే డిశ్చార్జి సమ్మరి ఆధారంగా ముఖ్యమంత్రి కార్యాలయానికి దరఖాస్తు చేసుకుంటే, చికిత్సకు ఆయిన మొత్తం లో 40 శాతం వరకు ఇచ్చేవారు. కానీ ఇప్పుడు ఎన్ని లక్షల బిల్లు అయినప్పటికీ గరిష్టంగా రూ.60 వేలు మాత్రమే మంజూరు చేస్తున్నారు. ఎల్ఓసి (లెటర్ ఆఫ్ క్రెడిట్) :ఎల్ఓసి అనేది ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్సకయ్యే ఖర్చు చెల్లిస్తామని ప్రభుత్వం ఇచ్చే హామీ పత్రం.ఎల్ఓసి అనేది ఎవరికైనా వైద్య చికిత్స, ఆపరేషన్ మొదలగునవి అవసరమున్నప్పుడు, బాధితుల దగ్గర ఒక్క రూపాయి కూడా లేనప్పుడు రాజకీయ నాయకులు, ఎమ్మెల్యేలు, మంత్రులు, ఎంపీల సిఫారసు తో ఇచ్చేదే ఎల్ఓసి. ఎల్వోసీ ద్వారా నగదు లేకుండానే ప్రైవేటు ఆసుపత్రుల్లో ఉచిత వైద్యం అందుతుంది.ముఖ్యమంత్రి సహాయ నిధి ( సీఎం రిలీఫ్ ఫండ్ ) దరఖాస్తులను ఇక నుంచి ఆన్‌లైన్‌లో మాత్రమే తెలంగాణ ప్రభుత్వం స్వీకరించనున్నది. ఇందుకోసం సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ ఆధ్వర్యంలో రూపొందించిన వెబ్‌సైట్ ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గత నెలలో సచివాలయంలో ప్రారంభించారు. సీఎంఆర్ఎఫ్ నిధులు పక్కదారి పట్టకుండా పారదర్శకతతో నిర్వహించాలని ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నారు.గతంలో ఈ నిధులు పక్కదారి పట్టిన నేపథ్యంలో ఈ విధానాన్ని రూపొందించారు. ఇకముందు సీఎంఆర్ఎఫ్ దరఖాస్తులను ఈ వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది.జూలై 1 నుంచి ఆన్ లైన్ లో మాత్రమే దరఖాస్తులను స్వీకరిస్తున్నారు.సీఎంఆర్ఎఫ్ కోసం తమ వద్దకు వచ్చే వారి వివరాలు తీసుకుని ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు తమ సిఫార్సు లేఖను జత చేసి అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది.అప్లికేషన్ లో సంబంధింత దరఖాస్తుదారుడి బ్యాంక్ అకౌంట్ నెంబర్ తప్పనిసరిగా ఇవ్వాలి. అప్‌లోడ్ చేసిన తర్వాత సీఎంఆర్ఎఫ్ కు సంబంధించిన ఒక కోడ్ ఇస్తారు. ఆ కోడ్ ఆధారంగా ఒరిజినల్ మెడికల్ బిల్లులను సచివాలయంలో అందజేయాల్సి ఉంటుంది.ఆన్‌లైన్ ద్వారా అప్లికేషన్‌ను సంబంధిత ఆస్పత్రులకు పంపించి నిర్ధారించుకుంటారు. అన్ని వివరాలు సరిగ్గా ఉంటే సీఎంఆర్ఎఫ్ దరఖాస్తును ఆమోదించిన తర్వాత పక్కదారి పట్టే అవకాశం లేకుండా చెక్ పైన తప్పని సరిగా దరఖాస్తుదారుడి అకౌంట్ నెంబర్‌ను ముద్రిస్తారు..




# ఇక శరవేగంగా గౌరవెల్లి ప్రాజెక్ట్ పనులు


## -హుస్నాబాద్‌పెండింగ్ ప్రాజెక్ట్ పనులు పూర్తి కోసం 437.0 కోట్లు కేటాయిస్తూ కేబినెట్ ఆమోదం



గత 10 ఏళ్లుగా నిర్లక్ష్యానికి గురైన హుస్నాబాద్ నియోజకవర్గంలో ఉన్న గౌరవెల్లి ప్రాజెక్టుకు స్థానిక శాసన సభ్యులు, రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చొరవ తో ఇక చక చకా పనులు కొనసాగనున్నాయి. ప్రాజెక్ట్ ప్రధాన కాలువల భూసేకరణ తదితర అంశాలు పెండింగ్ లో ఉన్నందున రాష్ట్ర క్యాబినెట్ లో తీసుకున్న నిర్ణయంతో త్వరలోనే పనులు పూర్తి చేసుకొని హుస్నాబాద్ తో పాటు, స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గాల్లో బీడు భూములకు గోదావరి జలాలు తరలివచ్చి అక్కడ పంటలతో సస్యశ్యామలం చేయనున్నాయి.గౌరవెల్లి ప్రాజెక్ట్ తో పాటు ఎస్ఆర్ఎస్పీ, ఐఎఫ్ ఎఫ్సి లోని ప్యాకేజీ నంబర్,7 లోని పెండింగ్ పనుల పూర్తి చేయడానికి రూ437.0కోట్ల రూపాయలు కేటాయిస్తూ క్యాబినెట్ నిర్ణయం తీసుకుంది. సవరించిన అంచనా ప్రతిపాదనలను క్యాబినెట్ ఆమోదించింది. గౌరవెల్లి ప్రాజెక్ట్ పూర్తయితే లక్షా ఆరు వేల 1,06,000, ఎకరాలకు సాగునీరు అందనుంది. ఈ ప్రాజెక్ట్ లో భాగంగా హుస్నాబాద్ నియోజకవర్గంలో 57,852 ఎకరాలు, స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో 48,148 ఎకరాలకు సాగునీరు అందనుంది. గౌరవెల్లి ప్రాజెక్ట్ లో ఉన్న రెండు ప్రధాన కాలువల్లో కుడి కాలువ ద్వారా 90,000 ఎకరాలు, ఎడమ కాలువ ద్వారా 16 వేల ఎకరాలకు సాగునీరు అందనుంది.గౌరవెల్లి ప్రాజెక్ట్ గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో తీవ్ర నిర్లక్ష్యానికి గురైంది. దీంతో పనులు నత్తనడకన సాగాయి. దీని తరువాత శంకుస్థాపన చేసిన ప్రాజెక్ట్ లో పూర్తి చేసుకున్నప్పటికీ గత ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి వల్ల ఇక్కడ రైతులకు నీళ్ళు అందని పరిస్థితి ఏర్పడింది. ఈ ప్రాజెక్ట్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో వైఎస్ఆర్ ముఖ్యమంత్రి గా ఉన్న సమయంలోనే రిజర్వాయర్ పనులు మొదలయ్యాయి. 13.07.2007 న ఈ ప్రాజెక్ట్ ను ఎస్ఆర్ఎస్పి రెండవ దశ లో వరద ప్రవాహ కాలువ ప్రాజెక్ట్ కింద పనులు చేపట్టడానికి రూ.913.15 కోట్ల రూపాయల తో పనులు చేపట్టడానికి అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఆంధ్రప్రదేశ్ లో కాంగ్రెస్ ప్రభుత్వం పరిపాలన అనుమతులు ఇచ్చింది. సంబంధిత రిజర్వాయర్ కాలువ పనులు చేపట్టడానికి ప్యాకేజీ -7 లో రూ. 278.58 కోట్ల రూపాయలను సమకూర్చింది. ఈ ప్రాజెక్ట్ కు అవసరమైన భూమి - 3919 ఎకరాలు కాగా ,సేకరించిన భూమి 1676 ఎకరాలు , సేకరించవలిసిన మిగులు భూమి 2243 ఎకరాలు గా ఉంది. ప్రస్తుతం ప్రాజెక్ట్ లో సిడి అండ్ సిఎం పనులు పెండింగ్ లో ఉన్నాయి. ఇప్పుడు కేటాయించిన నిధులతో పనుల్లో వేగం పుంజుకోనుంది.పొన్నం ప్రభాకర్ గత ఎన్నికల్లో ఈ నియోజకవర్గం నుండి ఎమ్మెల్యేగా రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి గా అయినా తరువాత ప్రభుత్వం మీద ఒత్తిడి పెంచి ప్రభుత్వ ప్రాధాన్యత ప్రాజెక్ట్ ల లిస్ట్ లో గౌరవెల్లి ప్రాజెక్ట్ ను చేర్చి తన కమిట్మెంట్ ను నిరూపించుకున్నారు. గతంలో గౌరవెల్లి ప్రాజెక్ట్ బిఆర్ఎస్ ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి పై 2023 మార్చ్ 2 వ తేదిన పొన్నం ప్రభాకర్ లతో కలిసి పిసిసి చీఫ్ హోదాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రాజెక్ట్ ను సందర్శించారు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉండి ప్రాజెక్ట్ ను సందర్శించినప్పుడు కుర్చివేసుకొని ప్రాజెక్ట్ పూర్తి చేస్తన్న కేసీఆర్ ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. ప్రాజెక్ట్ ప్రారంభించింది కాంగ్రెస్ అని పూర్తి చేసేది కూడా కాంగ్రెస్ అని ఆరోజు రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు, ముఖ్యమంత్రి హోదాలో ప్రాజెక్ట్ కు నిధులు కేటాయించారు. గౌరవెల్లి ప్రాజెక్ట్ పురోగతి పై మంత్రి పొన్నం ప్రభాకర్ నిత్యం వరుస సమీక్షా సమావేశాలు నిర్వహిస్తూ ప్రాజెక్ట్ పూర్తి చేయాలని ప్రభుత్వం పై ఒత్తిడి పెంచారు. అందులో భాగంగా హుస్నాబాద్ లో సిద్దిపేట జిల్లా అధికారులతో క్యాంప్ ఆఫీస్ లొ రివ్యూ నిర్వహించారు.సిద్దిపేట జిల్లా కలెక్టరేట్ లో గౌరవెల్లి ప్రాజెక్ట్ పెండింగ్ పనులు భూసేకరణ పై రెవెన్యూ అధికారులు ,ఇరిగేషన్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. హుస్నాబాద్ ఐఓసి.. లో మూడు జిల్లాల కలెక్టర్ లు అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. గౌరవెల్లి ప్రాజెక్ట్ కాలువల నిర్మాణానికి వేగవంతంగా భూ సేకరణ పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. క్యాబినెట్ లో పలు సందర్భాల్లో గౌరవెల్లి ప్రాజెక్ట్ అవసరాలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్ళారు. నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఇరిగేషన్ అధికారులతో ప్రాజెక్ట్ అవసరాలను వివరించారు. ప్రాజెక్ట్ కు నిధులు కేటాయించేలా డిప్యూటీ సీఎం, ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క వద్ద గౌరవెల్లి ప్రాజెక్ట్ పై వివరణ ఇచ్చి నిధులు కేటాయించేలా చేశారు. మంత్రి పొన్నం ప్రభాకర్ చొరవ తోనే గౌరవెల్లి ప్రాజెక్ట్ పూర్తి చేసి తీరుతామని క్యాబినెట్ లో ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడంతో హుస్నాబాద్ లో హర్షతిరేకాలు వ్యక్తం అవుతున్నాయి.. ఇంతపెద్ద నిర్ణయం తీసుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, సహచర క్యాబినెట్ మంత్రులకు మంత్రి పొన్నం ప్రభాకర్ ధన్యవాదాలు తెలిపారు. త్వరలోనే ప్రాజెక్ట్ పూర్తి చేసుకొని నెర్రెలు బారిన పొరుగడ్డ హుస్నాబాద్ నియోజకవర్గంలో గోదావరి నీళ్ళు చేరి పాడి పంటలతో సస్యశ్యామలం అవుతుందని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆశాభావం వ్యక్తం చేశారు. తన జీవిత ఆశయం హుస్నాబాద్ నియోజకవర్గ ప్రజలకు గౌరవెల్లి ద్వారా నీళ్ళు అందించడమే లక్ష్యమని ప్రకటించిన మంత్రి పొన్నం ప్రభాకర్ ఆశయాధన కోసం నిరాటంకంగా పని చేస్తున్నారు

# 15 వేల ఉద్యోగులను తొలగించిన ఇంటెల్

## - ముందున్నాయి గడ్డు రోజులన్న సిఈవో




**న్యూ ఢిల్లీ :** ఇంటెల్ సీఈఓ పాట్ గెల్సింగర్ డబ్బును ఆదా చేయడం , ఖర్చులను తగ్గించుకోవడం కోసం కంపెనీ ఉద్యోగాలను తొలగిస్తున్నట్లు ఉద్యోగులకు తెలియజేశారు. 2025 నాటికి కంపెనీ వి10 బిలియన్ల పొదుపును అందించాలని యోచిస్తోందని, దీని కారణంగా మొత్తం శ్రామికశక్తిలో 15% తగ్గుతోందని ఉద్యోగులందరికీ మెమోలో పాట్ గెల్సింగర్ వెల్లడించారు. ఇంటెల్ అర్హతగల ఉద్యోగుల కోసం మెరుగైన పదవీ విరమణ ఆఫర్‌ను ప్రకటించింది మరియు వచ్చే వారం స్వచ్ఛంద నిష్క్రమణల కోసం అప్లికేషన్ ప్రోగ్రామ్‌ను అందజేస్తుంది.అతను ఇలా తెలిపాడు, "నేను పంచుకోవడానికి ఇది బాధాకరమైన వార్త. మీరు చదవడం మరింత కష్టమవుతుందని నాకు తెలుసు. ఇంటెల్‌కి ఇది చాలా కష్టతరమైన రోజు, ఎందుకంటే మేము మా కంపెనీ చరిత్రలో అత్యంత పర్యవసానంగా కొన్ని మార్పులు చేస్తున్నాము."

# పెట్రోల్ బంక్ లోని ట్యాంకుల్లో మంటలు భయంతో పరుగులు పెట్టిన వాహనదారులు

**హైదరాబాద్** ప్రజా భవన్ కు కూతవేటి దూరంలో ఉన్న ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ లో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. బంకులోని భూ అంతర్భాగంలో ఏర్పాటు చేసిన ట్యాంక్ మూతను తీసేందుకు ప్రయత్నించగా ఒక్కసారిగా మంటలు చెదిరిగాయి. దీనికి గమనించిన వాహనదారులను బంక్ సిబ్బంది చేయడంతో అక్కడి నుంచి పారిపోయారు. అప్రమత్తమైన సిబ్బంది ఫైర్ రిజిస్టులను ఉపయోగించి మంటలను అదుపు తీసుకొచ్చారు. దీంతో ప్రధాన రహదారిపై పెను ప్రమాదం తప్పడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు.

# పొంగిపోరలిన కట్టలేరు వాగు

## - ఆంధ్ర- తెలంగాణ మధ్య నిలిచిపోయిన రాకపోకలు



**హైదరాబాద్** ని తెలుగు రాష్ట్రాల మధ్య కీలక రహదారి?కానీ ఎన్టీఆర్ జిల్లాలో కట్టలేరు వాగు పొంగడంతో ఆ దారి మార్గం దుర్గమం అయింది. రోజూ వందలాది వాహనాలు ఆ మార్గంలో ప్రయాణిస్తుంటాయి. దంచి కొట్టిన వానకు కట్టలేరు పొంగింది. నీరు రోడ్డు మీదకు రావడంతో రాకపోకలు స్థంభించాయి. ఇక కనీసం పది రోజులైన పడుతుంది ఆ దారి తిరిగి తెరుచుకోడానికి. దశాబ్ద కాలంగా కడతామంటూ తాత్సారం చేస్తున్న వంతెన నిర్మాణం ఇప్పటికీ జరగడం లేదు.

## తపాల పొదుపు పథకాల సేవలను

# ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి



మంథని తపాల శాఖ ద్వారా కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న వివిధ తపాల పొదుపు పథకాలను సేవలను గుంజపడుగు గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తపాల శాఖ ఇన్స్పెక్టర్ సయ్యద్ అజారుద్దీన్ కోరారు. మంథని పరిధిలోని గుంజపడుగు గ్రామంలో ఏర్పాటు చేసిన డాక్ కమ్యూనిటీ డెవలప్మెంట్ ప్రోగ్రాం (డి సి డి పి) లో వివిధ వయసులో ఉన్న బాలికలు వృద్ధులు ఉద్యోగస్తులు మరియు గ్రామీణ ప్రజలకు తపాలా శాఖలో ఉన్న సుకన్య సమృద్ధి యోజన(ఎస్ ఎస్ ఏ) సీనియర్ సిటిజన్ సేవింగ్స్ స్కీమ్( ఎస్ సి ఎస్ ఎస్)పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్ (పీ పి ఎఫ్)ఇతర పథకాలు తపాల జీవిత బీమా(పి ఎల్ ఐ)గ్రామీణ తపాల జీవిత బీమా(ఆర్ పీ ఎల్ ఐ)ఎలా ఉపయోగపడతాయి అని ఆయన వివరించారు .అలాగే ఇండియా పోస్ట్ పేమెంట్ బ్యాంక్ ద్వారా బ్యాంకింగ్ సేవలు ఆధార్ సహిత చెల్లింపులు యాక్సిడెంట్ పాలసీలు గురించి తెలిపారు .ఈ కార్యక్రమంలో పాల్గొన్న అగ్రికల్చర్ ఆఫీసర్ మోహన్ మాట్లాడుతూ దశాబ్దాలుగా నమ్మకమైన సేవలు అందిస్తున్న తపాల శాఖను కొనియాడుతూ తను గత పది సంవత్సరాలుగా సేవింగ్స్ ఖాతాను ఉపయోగిస్తున్నాను అని గుర్తుచేస్తూ చేరువలోని పోస్ట్ ఆఫీస్ లోని పొదుపు పథకాలలో చేరాలని పిలుపునిచ్చారు .ఈ కార్యక్రమంలో ఏఈఓ శివ కుమార్,మంథని సబ్ పోస్ట్ మాస్టర్ రవికుమార్,గుంజ పడుగు బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ భార్గవి, మెయిల్ ఓవర్సీస్ జి రాజు, సత్యం, గుంజపడుగు గ్రామ ప్రజలు, ఖాతాదారులు, స్థానిక తపాల సిబ్బంది పాల్గొన్నారు.

# డెంగ్యూతో నిండు గర్భిణి మృతి..

## - కడుపులోని కవలలు కూడా..

**వరంగల్** నెలలు నిండిన ఓ గర్భిణి మరికొద్ది రోజుల్లో కవలలకు జన్మనిస్తానని ఆనందపడింది.అమ్మనయ్యే మధురానుభూతి పొందేందుకు ఆరాటపడింది. కానీ అంతలోనే డెంగ్యూ ఆ తల్లీబిడ్డలను బలి తీసుకుంది. హనుమకొండ గట్లకానిపర్తికి చెందిన శిరీష డెంగ్యూ జ్వరంతో ఆస్పత్రిలో చికిత్స పొందుతూ తనువు చాలించింది. ఆమె కడుపులో ఉన్న కవలలను బతికించేందుకు వైద్యులు చేసిన ప్రయత్నం వృథా అయింది. స్థానికంగా ఈ ఘటన తీవ్ర విషాదాన్ని నింపింది.




# ఏపీలో నామినేటెడ్ పోస్టుల హడావిడి..

- ఆశగా ఎదురు చూస్తున్న 3 పార్టీలు..
- ఎవరికి ఎంత ప్రాధాన్యం అనే దానిపై ఆసక్తి..
- భర్తీ కోసం పార్టీల మధ్య ఈక్వేషన్‌కు కసరత్తు..
- ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం ఏర్పడింది..

మంత్రి పదవుల పంపకం పూర్తి అయ్యింది. ఆ తర్వాత ఎమ్మెల్సీలను కూడా షేర్ చేసుకున్నారు. ఇప్పుడు ఏపీ అధికార కూటమిలో నామినేటెడ్ పోస్టుల సందడి నడుస్తోంది. ఈ రెండు నెలల్లోగా విడతల వారీగా పోస్టుల జాతర ముగించేయాలనేది హైకమాండ్ ప్లాన్. మరోవైపు భర్తీలో ఈక్వేషన్లు ఎలా ఉంటాయనేది ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. పరిపాలన పరంగా సెక్రటేరియేట్ ఎంత బిజీగా ఉంటుందో, నామినేటెడ్ పోస్టుల విషయంలో కూటమి పార్టీల నేతలూ అంతే బిజీగా ఉంటున్నారు. గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు నానినేటెడ్ పోస్టుల భర్తీని విడతల వారీగా చేపట్టాలని చంద్రబాబు, పవన్ కల్యాణ్, పురందేశ్వరి భావిస్తున్నారు. ఈ క్రమంలోనే మూడు పార్టీల్లోనూ పార్టీ కోసం పని చేసిన నేతలు, కార్యకర్తల సమాచార సేకరణ జరుగుతోంది.కొందరు ఎమ్మెల్యేలు సహా టిక్కెట్లు దక్కించుకోలేని చాలా మంది నేతలు నామినేటెడ్ పోస్టుల కోసం ఆశగా ఎదురు చూస్తున్నారు. తమకు ఎన్నికల్లో తక్కువ సీట్లే ఇచ్చినా సర్దుకుపోయామని. నామినేటెడ్ పోస్టుల్లో కచ్చితంగా ప్రియార్టీ లభిస్తుందనేది జనసేనలో జరుగుతున్న చర్చ. ఇటు తమకు కూడా ప్రాధాన్యత ఉంటుందని బీజేపీ కూడా భావిస్తోంది. ఇలా చూసుకుంటూ పోతే ఆశావహులు భారీగానే ఉన్నారు. ఈ క్రమంలో నామినేటెడ్ పోస్టుల భర్తీ ద్వారా కూటమి పార్టీల మధ్య బంధం మరింత బలపడేలా ఉండాలనే కానీ.. బలహీనపడడానికి బీజాలు పడేలా ఉండకూడదనే భావన మూడు పార్టీల్లో ఉంది. ఓవరాల్‌గా చూస్తే నామినేటెడ్ పోస్టుల భర్తీ కోసం పార్టీల మధ్య ఓ ఈక్వేషన్ తేవాలనే ఆలోచన చేస్తున్నట్టు సమచారం. దానికి అనుగుణంగా పదవుల భర్తీ జరిగితే ఇబ్బంది ఉండదని భావిస్తోంది కూటమి. దీనికోసం ఎలాంటి కసరస్తు చేస్తుందో చూడాలి.

# ఫాస్టాగ్ కొత్త రూల్స్

## నేటి నుంచి ఫాస్టాగ్ కొత్త రూల్స్




**హైదరాబాద్** నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా తీసుకొచ్చిన ఫాస్టాగ్ కొత్త నిబంధనలు నేటి నుంచి అమల్లోకి రానున్నాయి. కొత్త రూల్స్ ప్రకారం మూడు నుంచి ఐదేండ్ల క్రితం జారీచేసిన ట్యాగ్‌లకు ఈ ఏడాది అక్టోబర్ 31లోగా తప్పనిసరిగా అప్‌డేట్ కేవైసీ ప్రక్రియను పూర్తి చేసుకోవాలి. ఐదేండ్ల కంటే పాతవైన ఫాస్టాగ్‌లను మార్చుకోవాల్సి ఉంటుంది. యజమానులు తమ ఫాస్టాగ్‌లను రిజిస్ట్రేషన్, ఛాసిస్ నంబర్లకు డెడ్‌లైన్‌లోగా లింక్ అయ్యేలా చూసుకోవాల్సి ఉంటుంది.

# స్థానిక సంస్థల విలీన ప్రక్రియను వ్యతిరేకిస్తున్నాం

**- ప్రజాప్రతినిధులతో చర్చించకుండా జీహెచ్ఎంసీ పరిధిని విస్తరించడం ఏకపక్షం**

**- బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, డా. ఎన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్**



**హైదరాబాద్ :** :ప్రజాభిప్రాయానికి భిన్నంగా, అధికారాన్ని కేంద్రీకృతం చేయాలనే యావతో కాంగ్రెస్ ప్రభుత్వం కసరత్తు చేస్తున్న స్థానిక సంస్థల విలీన ప్రక్రియను వ్యతిరేకిస్తున్నట్లు డా. ఎన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్ తెలిపారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎక్స్ పర్ట్స్ సూచనలు తీసుకోకుండా, సంబంధిత ప్రజాప్రతినిధులతో చర్చించకుండా జీహెచ్ఎంసీ పరిధిని విస్తరించేలా రాష్ట్ర ప్రభుత్వం ఏకపక్షంగా వ్యవహరించడంపై ఆయన తప్పుబట్టారు. 15 ఏళ్ల కిందట హైదరాబాద్ శివారులోని ఉప్పల్, కాప్రా, కుత్బుల్లాపూర్ లాంటి మున్సిపాలిటీలను విలీనం చేసినా.. ఇప్పటికీ ఆ ప్రాంతాలు రాష్ట్ర ప్రభుత్వం అసమర్థ పాలనతో అభివృద్ధి కుంటుపడిందని మండిపడ్డారు. మరోవైపు హైదరాబాద్ మహానగరం మ్యాన్ హోల్ మరణాలకు, కుంగిన నాలాలకు, కూలుతున్న భవనాలకు, కాలుతున్న భవనాలకు, ట్రాఫిక్ జాంలకు, కాలుష్య కోరలకు కేరాఫ్ గా మిగిలిందన్నారు. రాష్ట్రంలోని గత ప్రభుత్వాలతో పాటు ప్రస్తుత కాంగ్రెస్ సర్కారు.. నిజాం కాలంనాటి భూగర్భ డ్రైనేజీని ఆధునీకరించకపోవడం, చెరువుల పూడిక తీయకుండా, సుందరీకరణ జరపకుండా నిర్లక్ష్యం చేశాయని ఫైరయ్యారు. కేవలం ఆదాయాన్ని కొల్లగొట్టాలనే దురుద్దేశంతోనే రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాద్ శివారులోని కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు, గ్రామ పంచాయతీలను విలీనం చేయాలనే ఆలోచన చేస్తోందని ఎన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్ విమర్శించారు. స్థానిక సంస్థల విలీనానికి ముందు స్థానిక ప్రజల నుంచి ప్రజాభిప్రాయం తీసుకోవాలని, సంబంధిత ప్రజాప్రతినిధులతో చర్చించాలని ఆయన డిమాండ్ చేశారు. అంతేకాకుండా సంబంధిత పార్లమెంటు సభ్యులు, స్థానిక పురపాలక సంఘాల చైర్మన్లు, కౌన్సిలర్లతో, కార్పొరేషన్ల మేయర్లు, కార్పొరేటర్లతో విస్తృత స్థాయి చర్చలు జరిపిన తర్వాతే అడుగు ముందుకు వేయాలని హెచ్చరించారు. లేదంటే కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరికి వ్యతిరేకంగా, పౌరుల నిర్ణయాలకు అనుగుణంగా భారతీయ జనతా పార్టీ తగిన కార్యాచరణతో ముందుకెళ్తుందని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల జీహెచ్ఎంసీ పరిధిని విస్తరించేలా..ఓఆర్ఆర్ చుట్టూ ఉన్న అనేక ప్రాంతాలను విలీనం చేయాలని ప్రతిపాదన చేసినట్లు తెలుస్తోంది. 33 గ్రామపంచాయతీలు, 20 పురపాలక సంఘాలు, 8 కార్పొరేషన్లు, 61 పారిశ్రామిక వాడలు, కంటోన్మెంట్ బోర్డు.. ఇవన్నింటినీ కలిపి ప్రత్యేక గ్రేటర్ సంస్థగా రూపొందించాలని కాంగ్రెస్ ప్రభుత్వంలోని మంత్రులు ప్రకటనలు చేస్తున్నారన్నారు..గత ప్రభుత్వాల మాదిరిగానే అదే పద్ధతిలో ప్రజల ఆలోచనలకు భిన్నంగా జీహెచ్ఎంసీ పరిధి విస్తరణ కోసం స్థానిక సంస్థల విలీన ప్రక్రియకు రాష్ట్ర ప్రభుత్వ ప్రతిపాదనను వ్యతిరేకిస్తున్నామన్నారు..ప్రస్తుత జీహెచ్ఎంసీలో మౌలిక వసతులు కల్పించడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయి. చాలా మున్సిపాలిటీల్లో ఇప్పటికీ డ్రైనేజీ వ్యవస్థ లోపాలు, వీధి దీపాల సమస్యలు, ప్రజా సమస్యలతో సతమతమవుతున్నారు. నిజాం కాలంనాటి భూగర్భ డ్రైనేజీని ఆధునీకరించలేదు. చెరువులను అభివృద్ధి చేయలేదు. సుందరీకరణ జరపలే.. పూడికలు తీయని పరిస్థితి. చిన్నపాటి వానలకే అనేక చోట్ల ప్రతినిత్యం మోకాళ్లలోతు నీళ్లు, పొంగుతున్న డ్రైనేజీలు దర్శనమిస్తున్నాయి. 15 ఏళ్ల కిందట హైదరాబాద్ శివారులోని ఉప్పల్, కాప్రా, కుత్బుల్లాపూర్ లాంటి మున్సిపాలిటీలను విలీనం చేశారు. కాని, ఆ ప్రాంతాలు ఇప్పటికీ అభివృద్ధికి నోచుకోలేదని ఆవేదన వ్యక్తం చేసారు. పురపాలక సంఘాల్లో ప్రజాప్రతినిధులు, పౌరులు వ్యతిరేకించినా నాటి ప్రభుత్వం అధికార బలంతో ఆయా మున్సిపాలిటీలను విలీనం చేసింది. ప్రస్తుత ప్రభుత్వం స్థానిక సంస్థలను నిర్వీర్యం చేస్తూ అధికారాన్ని కేంద్రీకృతం చేయాలనుకుంటోంది. కేవలం ఆదాయాన్ని కొల్లగొట్టే దురుద్దేశంతో వ్యవహరిస్తోంది. వ్యవసాయ భూములు, ఉద్యానవనాలు, కులవృత్తుల సంఘాల ఆశలను అడియాసలు చేసేందుకు ప్రభుత్వం ప్రయత్నం చేస్తోందన్నారు.. హైదరాబాద్ నగర అభివృద్ధిపై గత ప్రభుత్వం మాదిరిగానే కాంగ్రెస్ ప్రభుత్వం పట్టింపు లేకుండా వ్యవహరిస్తోంది. ప్రజలపై పన్నులు బాదుతూ, స్థానిక సంస్థల అభివృద్ధిని మర్చిపోవడం బాధాకరం. స్థానిక సంస్థల విలీనానికి ముందు స్థానిక ప్రజల నుంచి ప్రజాభిప్రాయం తీసుకోవాలి. సంబంధిత ప్రజాప్రతినిధులతో చర్చించాలి. పార్లమెంటు సభ్యులు, స్థానిక పురపాలక సంఘాల చైర్మన్లు, కౌన్సిలర్లతో, కార్పొరేషన్ల మేయర్లు, కార్పొరేటర్లతో చర్చించిన తర్వాతే అడుగు ముందుకు వేయాలని డిమాండ్ చేసారు.

## సునీతమ్మా... ఎక్కడమ్మా...

**అనంతపురం :** రాయలసీమలో పరిటాల కుటుంబం అంటే తెలుగుదేశం పార్టీ వెన్నంటే ఉంటుంది. పరిటాల రవి ఉన్ననాళ్లు సీమలోని కొన్ని నియోజకవర్గాల్లో ఆయన పార్టీని ఒంటిచేత్తో గెలిపించేవారు. రవి మరణం తర్వాత సునీతమ్మ రాజకీయాల్లోకి వచ్చారు. పరిటాల శ్రీరామ్ యువకుడు కావడంతో ఆయనను పక్కన పెట్టి సునీత నేరుగా రాజకీయాల్లోకి వచ్చారు. 2014లో రాప్తాడు నుంచి గెలిచిన సునీత చంద్రబాబు నాయుడు మంత్రి వర్గంలో పనిచేశారు. పరిటాల కుటుంబం అంటేనే టీడీపీ క్యాడర్ లో ఒకరకమైన ప్రేమ.. అభిమానం. ఎందుకంటే పరిటాల రవి పేరు ఇప్పటికీ అక్కడ మార్మోగుతుంటుంది. ఆయనను అభిమానించే వాళ్లు సునీతమ్మ కుటుంబాన్ని కూడా ఆదరిస్తూ వస్తున్నారు.. ధర్మవరం, పుట్టపర్తి, రాప్తాడు నియోజకవర్గాల్లో ఇప్పటికీ పరిటాల కుటుంబానికి గట్టి పట్టు ఉందన్నది కాదనలేని వాస్తవం. 2019 ఎన్నికల్లో రాప్తాడు నుంచి సునీత ఓడిపోయారు. అయితే అదే సమయంలో ధర్మవరం నుంచి వరదాపురం సూరి టీడీపీ?ని వదిలేసి బీజేపీలోకి చేరిపోయారు. దీంతో ధర్మవరం బాధ్యతలను ఎవరికివ్వాలా? అన్న దానిపై ఆలోచించి చివరకు పరిటాల శ్రీరామ్ ను ఇన్‌ఛార్జిగా నియమించారు. రాప్తాడులో సునీత, ధర్మవరంలో పరిటాల శ్రీరామ్ పార్టీ బాధ్యతలను నెత్తికెత్తుకున్నారు. పార్టీ కష్ట సమయాల్లోనూ వారు పార్టీ జెండాను విడిచిపెట్టలేదు. ఆందోళనలు చేశారు. రోడ్లమీదకు వచ్చారు. కేసులు ఎదుర్కొన్నారు. అయితే 2024 ఎన్నికల్లో ఒకే కుటుంబానికి ఒకే టిక్కెట్ అన్న నినాదంతో పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు రాప్తాడు టిక్కెట్ మాత్రమే పరిటాల కుటుంబానికి ఇచ్చారు. పొత్తులో భాగంగా ధర్మవరం నియోజకవర్గం బీజేపీకి వెళ్లిపోయింది. దీంతో పరిటాల సునీత రాప్తాడు నుంచి పోటీ చేశారు. తిరిగి విజయం సాధించారు. అయితే ఆమెకు ఖచ్చితంగా చంద్రబాబు కేబినెట్ లో చోటు దక్కుతుందని అందరూ అంచనా వేశారు. కానీ అనూహ్యంగా ఆమె పేరు కనిపించకుండా పోవడంతో ఒకింత పరిటాల అనుచరులు అవాక్కయ్యారు. ఎందుకిలా జరిగిందన్న దానిపై వారు పార్టీ అధినేతను నేరుగా అడగకపోయినా.. కొంత ఆరా తీసే ప్రయత్నం చేశారు. కానీ పరిటాల సునీతకు సామాజికవర్గం అడ్డంకిగా మారిందనే అంటున్నారు. అదే జిల్లా నుంచి ఉరవకొండ శాసనసభ్యులు పయ్యావుల కేశవ్ కు ఆర్థిక మంత్రిగా చేయాలని భావించడంతో పరిటాల సునీతకు మంత్రి పదవి దక్కలేదని అంటున్నారు. ఇద్దరూ కమ్మ సామాజికవర్గానికి చెందిన నేతలే కావడంతో ఆమెను మంత్రివర్గంలోకి తీసుకోలేదని చెప్పినట్లు తెలిసింది.

అయితే ఆమె అనుచరులు మాత్రం కొంత అసంతృప్తిగానే ఉన్నారు. తమ నేతకు మంత్రి పదవి ఇవ్వకపోవడంపై గుర్రుగానే ఉన్నారు. పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్ లు ఇద్దరూ ఇప్పుడు రాప్తాడు నియోజకవర్గానికే పరిమితమయ్యారు. కనీసం అమరావతికి వచ్చి పార్టీ నేతలను కలిసే ప్రయత్నం చేయలేదంటున్నారు. మరి సునీతమ్మను పిలిచి నచ్చ చెప్పేదెవరు? చంద్రబాబు ప్రస్తుతం ఉన్న బిజీలో ఆమెకు ప్రయారిటీ ఇస్తారా? లేదా? అన్నది నేడు మడకశిర పర్యటనలో తేలనుంది.

## అయినా... ఇంకా మారలేదా...

**- జగన్ తీరుపై సొంత పార్టీలో గుసగుసలు**

**విజయవాడ :** వైఎస్ జగన్ ఎన్నికల్లో దారుణ ఓటమి తర్వాత కూడా మారలేదన్నది అర్థమవుతుంది. ఎదుటి పార్టీలు చేసే విమర్శలకు తగినట్లుగానే ఆయన అదే పంథాను కొనసాగిస్తున్నారు. అధికారంలో ఉన్న ఐదేళ్లు వ్యవహరించిన తీరును ఆయన కొనసాగిస్తున్నారు. కనీసం ప్రజలు ఏమనుకుంటారోనన్న స్పృహ కూడా లేకుండా పోయింది. అధికారంలో ఉన్నప్పుడు ఎవరూ బహిరంగంగా తప్పుపట్టరు. అదే ఇప్పుడు ఓడిపోయిన తర్వాత అదే రకమైన నిర్ణయాలు తీసుకుంటే మాత్రం ఖచ్చితంగా సొంత పార్టీ నుంచే వ్యతిరేకత వ్యక్తమవుతుంది. కానీ అదే పట్టనట్లు జగన్ వ్యవహరించడం చూస్తుంటే ఆయన తన తీరును మార్చుకోలేదనే అనిపిస్తుంది. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు అందరూ రెడ్డి సామాజికవర్గానికి చెందిన నేతలనే ప్రాంతాల వారీగా ఇన్‌ఛార్జులను నియమించారు. వైవీ సుబ్బారెడ్డి, సజ్జల రామకృష్ణారెడ్డి, అప్పుడు పార్టీలో ఉన్న వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, మిథున్ రెడ్డిలను ప్రాంతాల వారీగా ఇన్‌ఛార్జులుగా నియమించారు. చివరకు ఎన్నికల సమయంలోనూ తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి జిల్లాలకు మిథున్ రెడ్డి, విశాఖ ప్రాంతానికి వైవీ సుబ్బారెడ్డి, కోస్తాంధ్ర ప్రాంతానికి సజ్జల రామకృష్ణారెడ్డిని నియమించారు. అప్పట్లో టీడీపీ అధినేత చంద్రబాబు ఇదే విషయమై నేరుగా విమర్శలు కూడా చేశారు. అందరూ తన సామాజికవర్గానికి చెందిన వారికే పెత్తనం ఇచ్చారంటూ ఆయన ధ్వజమెత్తారు. తాజాగా విశాఖపట్నం స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికలకు నోటిఫికేషన్ వెలువడింది. అయితే ఇక్కడ వైసీపీ ఈ సీటును గెలుచుకునేంత బలముంది. వైసీపీకి ఆరువందలకు పైగా ఓట్లు ఉండగా, టీడీపీ కూటమికి 250 ఓట్లు మాత్రమే ఉన్నాయి. గట్టిగా పోరాడితే ఎమ్మెల్సీ పదవి దక్కుతుంది. మూడేళ్ల పదవీ కాలం ఉండే ఈ ఎమ్మెల్సీ పదవికి పోటీ బాగానే ఉంది. వంశీకృష్ణ యాదవ్ వైసీపీ ఎమ్మెల్సీగా ఉండి జనసేనలోకి వెళ్లడంతో ఆయన పై అనర్హత వేటు పడటంతో ఈ ఎన్నిక అనివార్యమయింది. టీడీపీ నుంచి గండి బాబ్జీని బరిలోకి దించాలనుకుంటున్నారు. ఇప్పటికే విశాఖ కార్పొరేషన్ నుంచి పన్నెండు మంది కార్పొరేటర్లు టీడీపీలోకి జంప్ అయ్యారు. కొందరు జనసేన వైపు చూస్తున్నారన్న వార్తలు వస్తున్నాయి. ఈ నే?పథ్యంలో మళ్లీ విశాఖ ప్రాంతానికి వైవీ సుబ్బారెడ్డిని పంపించడంతో అక్కడ ఇబ్బందికరమైన వాతావరణం ఏర్పడిందంటున్నారు. ఉత్తరాంధ్ర వైసీపీలో కాకలు తీరిన నేతలున్నారు. మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ, గుడివాడ అమర్ నాథ్‌తో పాటు బూడి ముత్యాలనాయుడు వంటి వారు మాత్రమే కాకుండా లోకల్ లీడర్స్ ఉన్నారు. వారికి ఎవరికో ఈ ఎమ్మెల్సీ బాధ్యతను అప్పగిస్తే లోకల్ ఫ్లేవర్ పార్టీలో ఉండే అవకాశాలున్నాయి. కానీ వైవీ సుబ్బారెడ్డి మళ్లీ పెత్తనం చెలాయిస్తున్నారని అధికార పక్షం విమర్శించే అవకాశాలున్నాయి. ఆ ఛాన్స్ జగన్ టీడీపీ కూటమికి ఇచ్చేశారు. ఇలా జగన్ దారుణమైన దెబ్బను రాజకీయంగా చవి చూసినా ఆయన తీరులో మార్పు రాలేదన్న కామెంట్స్ వినపడుతున్నాయి. అంటే అక్కడి నేతలపై నమ్మకం లేకనే వైవీని పంపించారని ఇప్పటికే సోషల్ మీడియాలో కామెంట్స్ వినపడుతున్నాయి.

# జనసేన ఎమ్మెల్యేలే ఆన్ డ్యూటీ

**విజయవాడ :** ఏపీ అసెంబ్లీ ఎన్నికల్లో అద్భుత విజయాన్ని సొంతం చేసుకుంది జనసేన. పోటీ చేసిన 21 స్థానాల్లో గెలిచింది ఆ పార్టీ. దేశ రాజకీయాల్లోనే సంచలనం సృష్టించింది. పార్టీ ఆవిర్భవించి సుదీర్ఘకాలం అవుతున్నా సరైన విజయం దక్కలేదు. 2019 ఎన్నికల్లో పవన్ పోటీ చేసిన రెండు చోట్ల ఓడిపోయారు. దీంతో పరిస్థితి మరింత దిగజారింది. రాజకీయ ప్రత్యర్థుల హేళనకు,అవమానాలకు ఎదుర్కోవాల్సి వచ్చింది. అయినా సరే గత ఐదేళ్లుగా పార్టీని నిర్మాణాత్మకంగా నడిపి అధికారంలోకి తీసుకు రాగలిగారు పవన్. అయితే ప్రజలు ఇచ్చిన నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని భావిస్తున్నారు. అందులో భాగంగా మరో కీలక నిర్ణయం తీసుకున్నారు. పార్టీ ఎమ్మెల్యేలతో పాటు ఎంపీలు ప్రజలకు అందుబాటులో ఉండాలని ప్రకటించారు. ఇందుకు ప్రత్యేకమైన షెడ్యూల్ కూడా విడుదల చేశారు. నేటి నుంచి జనసేన ఎంపీలు, ఎమ్మెల్యేలు మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో ఉండి ప్రజల నుంచి అర్జీలు, పార్టీ శ్రేణుల నుంచి అభ్యర్థనలు స్వీకరించనున్నారు. నెలలో కనీసం రెండు రోజులపాటు పార్టీ కేంద్ర కార్యాలయంలో అందుబాటులో ఉండాల్సిందేనని పవన్ కళ్యాణ్ ప్రత్యేక ఆదేశాలు కూడా ఇచ్చారు. ప్రజల నుంచి వచ్చే వినతులకు పరిష్కార మార్గం చూపించాలని కూడా సూచించారు. పవన్ కళ్యాణ్ డిప్యూటీ సీఎం తో పాటు ఆరు కీలక శాఖ బాధ్యతలు నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆయన ప్రజా దర్బార్ కు ప్రాధాన్యమిచ్చారు. పార్టీ క్యాంపు కార్యాలయం వద్ద ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. వాటికి పరిష్కార మార్గం చూపించారు. ప్రజల నుంచి సంతృప్తి రావడంతో ప్రజా దర్బార్ ను కొనసాగించాలని నిర్ణయించారు. అయితే తాను ఒక్కడినే చేస్తే సరిపోదని..పార్టీ ఎమ్మెల్యేలకు,ఎంపీలకు భాగస్వామ్యం కల్పిస్తే కార్యక్రమం విజయవంతం అవుతుందని పవన్ భావిస్తున్నారు. అందుకే కీలక ఆదేశాలు ఇచ్చారు. ఈ వినతుల స్వీకరణకు సంబంధించి షెడ్యూల్ విడుదల చేశారు పవన్. రెండు రోజులు కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటారు. 3,4 తేదీల్లో నెల్లిమర్ల ఎమ్మెల్యే లోకం నాగ మాధవి ప్రజా సమస్యలు వింటారు. ఇలా సెప్టెంబర్ 10, 11 తేదీల వరకు ప్రజాప్రతినిధుల షెడ్యూల్స్ విడుదల చేశారు పవన్. ఎట్టి పరిస్థితుల్లో తమకు కేటాయించిన షెడ్యూల్ లో ప్రజల నుంచి వినతులు స్వీకరించాలని స్పష్టం చేశారు. ప్రతి ఎమ్మెల్యే, ఎంపీ హాజరు కావాల్సిందేనని తేల్చి చెప్పారు. పవన్ కళ్యాణ్ వినూత్న నిర్ణయాలు తీసుకుంటున్నారు. తాను అమలు చేసి చూపిస్తున్నారు. పార్టీ ప్రజా ప్రతినిధులు అనుసరించాలని సూచిస్తున్నారు. ఎన్నికలకు ముందు నాటి నుంచే పవన్ సినిమాలకు దూరమయ్యారు. ఎన్నికల్లో గెలిచి కీలక మంత్రిత్వ శాఖలను దక్కించుకున్నారు. అయితే చాలా హుందాగా నడుచుకుంటున్నారు. పవన్ తీసుకున్న నిర్ణయాలపై ప్రజల నుంచి అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. సోషల్ మీడియా వేదికగా పలువురు అభినందిస్తున్నారు. ఏపీలో ప్రజలకు అందుబాటులో ఉండేలా ఎమ్మెల్యేలు, ఎంపీలకు షెడ్యూల్ వేసిన ఏ పార్టీని ఇంతవరకు చూడలేదని ఎక్కువ మంది వ్యాఖ్యానిస్తున్నారు. మరోవైపు రాష్ట్ర వ్యాప్తంగా జనసేన సభ్యత్వ నమోదు ప్రక్రియ చురుగ్గా సాగుతోంది. పది లక్షల సభ్యత్వ నమోదు క్రాస్ చేసి జనసేన రికార్డును సొంతం చేసుకుంది. తనకు వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటున్నారు పవన్. ఒకవైపు పాలనలో వినూత్న మార్పులు చేసి చూపిస్తున్నారు. అదే సమయంలో పార్టీని బలోపేతం చేయాలని చూస్తున్నారు. 500 రూపాయలు ఇచ్చి స్వచ్ఛందంగా జనసేనలో చేరేందుకు చాలామంది ముందుకు వస్తున్నారు. అందుకే జనసేన నాయకత్వం సభ్యత్వ నమోదు గడువును పెంచింది.

## ఓయూలో నిరుద్యోగుల సంబురాలు

**హైదరాబాద్** కాంగ్రెస్ ప్రభుత్వం జాబ్ క్యాలెండర్ ప్రకటించడానికి నిరుద్యోగులు అందరూ వరంలా భావించాలని టిపిసిసి అధికార ప్రతినిధి చనగాని దయాకర్ అన్నారు. ఈ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం జాబ్ కార్డు ప్రకటిస్తున్న సందర్భంగా ఉస్మానియా యూనివర్సిటీలో చనగాని దయాకర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు పెద్ద ఎత్తున సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా దయాకర్ మాట్లాడుతూ జాబ్ క్యాలెండర్ ను తెలంగాణ రాష్ట్రంలో ఉన్న నిరుద్యోగులు అందరూ స్వాగతించాలని కోరారు. తెలుగు రాష్ట్రాల్లో గత 32 ఏళ్లుగా ఎక్కడ సాధ్యం కాని జాబ్ క్యాలెండర్ ను కాంగ్రెస్ ప్రభుత్వం సాధ్యం చేసిందని అన్నారు.

## గచ్చిబౌలి కేర్ ఆసుపత్రిలో ఉద్రిక్తత

**హైదరాబాద్** గచ్చిబౌలి కేర్ ఆసుపత్రిలో ఉద్రిక్తత నెలకొంది. మెదక్ నర్సాపూర్ కు చెందిన వెంకటెష్ అనారోగ్య సమస్యలతో ఆసుపత్రిలో చేరాడు. ఇప్పటివరకు వైద్య ఖర్చుల కోసం 5 లక్షలు రోగి బంధువులు చెల్లించారు. గురువరం వరకు ఆరోగ్యంగా ఉన్న వెంకటేష్ తెల్లారేసరికి మృతి చెందాడు. మృతి చెందిన వ్యక్తికి వైద్యులు ట్రీట్ మెంట్ చేసారని బంధువుల ఆరోపణ. అనుమానంతో ఐసీయూ అద్దాలు పగలగొట్టి లోపలికి వెళ్ళిన కుటుంబ సభ్యులు అప్పటికే వెంకటేష్ మృతి చెందడంతో కోపోద్రిక్తులైయారు. ఆసుపత్రి ముందు ఆందోళన కు దిగారు. ఆసుపత్రి వద్ద కుటుంబ సభ్యులను ఎం ఎల్ ఏ సునీత రెడ్డి పరామర్శించారు. మరణించిన వ్యక్తి మృతదేహం అప్పగించాలంటే మరో 4 లక్షలు ఇవ్వాలని ఆసుపత్రి వర్గాలు అంటున్నాయి.

## మడకశిరలో ప్రభుత్వ కార్యక్రమాన్ని బాబు సాదాసీదాగా నడిపించారు

**- ఆనందం వ్యక్తం చేసిన రఘువీరా రెడ్డి**

**అమరావతి :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం శ్రీసత్యసాయి జిల్లాలో మడకశిరలో గురువారం జరిగిన ప్రభుత్వ కార్యక్రమాన్ని హంగు ఆర్భాటం లేకుండా సాదాసీదాగా సిఎం చంద్రబాబు నాయుడు నడిపించడం చాలా సంతోషంగా ఉందని మాజీ మంత్రి, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు రఘువీరా రెడ్డి తెలిపారు. శుక్రవారం రఘువీరా రెడ్డి మీడియాతో మాట్లాడారు. బలవంతపు జన సమీకరణ చేయకుండా రైతులు, ప్రజలతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొనే ప్రయత్నం ఆహ్వానించదగినదని కొనియాడారు. గత పది ఏళ్లుగా మడకశిరలో అనేక సమస్యలు అపరిష్కృతంగా వున్నాయని, వాటిని త్వరితగతిన పరిష్కరించే శక్తిని దేవుడు చంద్రబాబుకు ఇవ్వాలన్నారు. కేరళలో భారీ వర్షాలు కురవడంతో వరదలలో వందలాది మంది చనిపోవడంతో ఆ రాష్ట్రంలో భయానక పరిస్థితి నెలకొందన్నారు. వయనాడ్ లో జలప్రళయం సృష్టించిడంతో కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్, ప్రియాంక గాంధీ పర్యటించారు. రాజకీయాలకు అతీతంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి పని చేయాలని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తెలిపారు. ప్రాణాలు కోల్పోయిన కుటుంబాలను రాహుల్ పరామర్శించి ఓదార్చారు. విపత్కర పరిస్థితులు వచ్చినప్పుడు రాజకీయాలకు అతీతంగా బాధితులకు అండగా ఉండాలని రాహుల్ పిలుపునివ్వడం గొప్పవిషయమన్నారు.


## ఏసీబీకి చిక్కిన ఎస్సై


**వరంగల్** వరంగల్ జిల్లా లో ఏసీబీ అధికారుల వలకు మరో అవినీతి చేప చిక్కింది. 40వేల రూపాయల లంచం తీసుకుంటుండగా పర్వతగిరి ఎస్సై వెంకన్న ను రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు ఏసీబీ అధికారులు. పర్వతగిరి మండలం అన్నారం పెద్ద తండాకు చెందిన బెల్లం వ్యాపారుల వద్ద లక్ష రూపాయలు డిమాండ్ చేయగా 70 వేల రూపాయలు ఇస్తానని ఒప్పుకున్నారు 20 వేలు ఫోన్ పే ద్వారా అప్పజెప్పారు బెల్లం వ్యాపారులను మిగిలిన డబ్బులు ఇస్తేనే కేసు రిమాండ్ పంపుతా లేదా స్టేషన్లో ఉండాలని చెప్పడంతో వారం రోజుల నుంచి డబ్బులు లేక నిరీక్షించిన బాధితుల ఫిర్యాదుతో ఏసీబీ అధికారులు రైడ్ హ్యాండ్ గా ఈరోజు స్టేషన్లో 40 వేలు ఇస్తుండగా పట్టుకున్నారు . స్టేషన్ బెయిల్ కోసం గతంలో 20 వేలు ఫోన్ చేయించుకోగా. ఈ రోజున 40 వేలు తన డ్రైవర్ ద్వారా తీసుకునే క్రమంలో దాడులు నిర్వహించినట్లు ఏసీబీ డీఎస్పీ సాంబయ్య వివరించారు.

## వైసీపీకి మరో అగ్ని పరీక్ష

**విశాఖపట్టణం :** అసెంబ్లీ ఎన్నికల్లో ఘోర పరాజయం తర్వాత రెండు నెలల్లోనే వైసీపీ అత్యంత కఠినమైన పరీక్షను ఎదుర్కోబోతోంది. అదే విశాఖ స్థానిక సంస్థల ఉపఎన్నిక. జనసేనలో చేరడంతో ఎమ్మెల్సీగా ఉన్న వంశీ కృష్ణ శ్రీనివాస్ మీద అనర్హతా వేటు వేశారు. ఆయన ఎమ్మెల్యేగా కూడా గెలవడంతో ఉపఎన్నిక అనివార్యమయింది. ఈ మేరకు కేంద్ర ఎన్నికల కమిషన్ షెడ్యూల్ విడుదల చేసింది. ఆగస్టు 6న నోటిఫికేషన్ విడుదల కానుంది. ఆ రోజు నుంచి ఆగస్టు 13 వరకు నామినేషన్లు స్వీకరిస్తారు. 14న పరిశీలన జరుగుతుంది. విశాఖ స్థానిక సంస్థల ఓటర్లలో వైసీపీకి భారీ ఆధిక్యత ఉంది. విశాఖ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ స్థానంలో మొత్తం 841 ఓట్లు ఉన్నాయి. ఇందులో వైసీపీకి 615 ఓట్లు ఉండగా, అధికార పార్టీ టీడీపీకి కేవలం 215 మాత్రమే ఉన్నాయి. 2020లో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికలను టీడీపీ బహిష్కరించింది. సంఖ్యాపరంగా చూస్తే వైసీపీ గెలుపు సునాయాసం. ఇతర పార్టీలు పోటీలో నిబలడేందుకు కూడా ఆసక్తి చూపవు. కానీ మారిన రాజకీయ పరిస్థితుల్లో వైసీపీ గెలుపుపై అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అసెంబ్లీ ఎన్నికల్లో భారీ ఓటమి తర్వాత వైసీపీకి గడ్డు పరిస్థితి ఎదురవుతోదం?. విశాఖలో పలువురు కార్పొరేటర్లు వైసీపీకి రాజీనామా చేసి టీడీపీ, జనసేనల్లో చేరిపోయారు. అదేవిధంగా ఎన్నికలకు ముందు కొంతమంది ఎంపీటీసీలు, సర్పంచ్ లు, జడ్పీటీసీలు టీడీపీ గూటికి చేరారు. కానీ మెజార్టీ ఓటర్లు పార్టీలోనే ఉన్నారని.. వైసీపీ వర్గాలు చెబుతున్నాయి. అందుకే కార్పొరేటర్లను ముందస్తుగా క్యాంపులకు తరలిస్తున్నారు. ఇంకా నెల రోజుల వరకూ ఓటింగ్ కు సమయం ఉన్నా.. ముందు జాగ్రత్తగా ఎంత ఖర్చు అయినా భరించి ఓటర్లను కాపాడుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. స్థానిక సంస్థల ఎమ్మెల్సీ స్థానంలో పోటీకి అభ్యర్థి కూడా కీలకమే. ముఖ్యంగా ఓటర్లను సంతృప్తి పరిచేలా అర్థిక సామర్థ్యం ఉన్న నేత అవసరం. వైసీపీ నుంచి గుడివాడ అమర్నాథ్ పేరు వినిపించింది. అయితే తాను ఎమ్మెల్యేగా ఓడిపోయి ఆర్థికంగా చితికిపోయి ఉన్నానని ఆయన వెనుకడుగు వేశారని అంటున్నారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో వైసీపీ తరఫున పోటీ చేయడానికి కాస్త బలమైన నేపథ్యం ఉన్న నేతలు ముందుకు రావడం కష్టమే. అయినా వైసీపీ హైకమాండ్ సరైన అభ్యర్థిని నిలబెట్టేందుకు ఏర్పాట్లు చేస్తుంది. ఇక కూటమి అభ్యర్థి ఎవరన్నది ఇంకా ప్రచారంలోకి రాలేదు. జనసేన పార్టీకి కేటాయిస్తారా లేకపోతే సీట్ల కేటాయింపులో అవకాశం దక్కని టీడీపీకి చెందిన సీనియర్ నేతలకు చాన్సిస్తారా అన్నది తేలాల్సి ఉంది. ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓడిపోయిన తర్వాత మహబూబ్ నగర్ స్థానిక సంస్థ ఎమ్మెల్సీ ఉపఎన్నిక వచ్చింది. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కాంగ్రెస్ లో చేరి ఎమ్మెల్యేగా గెలవడంతో ఆ ఉపఎన్నిక వచ్చింది. సీఎం రేవంత్ ప్రతిష్టాత్మకంగా తీసుకున్నా బీఆర్ఎస్ తన ఓటర్లను కాపాడుకుని .. ఆ ఎమ్మెల్సీ స్థానాన్ని కైవసం చేసుకుంది. ఇదే స్ఫూర్తితో గెలవాలని వైసీపీ అనుకుంటోంది. ముందుగానే ఓటర్లను క్యాంపులకు తరలిస్తోంది.

## వీధి కుక్క స్వైర విహారం..పలువురికి గాయాలు





**హైదరాబాద్** ఓ వీధి కుక్క స్వైర విహారం చేస్తూ, రోడ్డు పై కనిపించిన ప్రతి ఒక్కరినీ కరుస్తూ వెళ్లిన సంఘటన బాలానగర్ లో చోటు చేసుకుంది. స్థానికులు వివరాల ప్రకారం ఈ రోజు మధ్యాహ్న సమయంలో ఓ వీధి కుక్క మొదటగా నడుచుకుంటూ వెళ్తున్న ఓ బాలుడి పై దాడి చేసింది. బాలుడిని కుక్క నుండి కాపాడిన స్థానికులు ఆసుపత్రికి తరలించారు. అదే కుక్క సాయి నగర్, వినాయక్ నగర్, రాజు కాలనీలలో తిరుగుతూ మొత్తం 16 మందిపై దాడికి పాల్పడినట్లు స్థానికులు తెలిపారు. దాడికి గురైన వారిలో ఏడాదిన్నర వయస్సు నుండి 16 ఏళ్ళ వయస్సు చిన్నారులు, బాలురు ఉన్నారు . వారిని చికిత్స నిమిత్తం స్థానిక ఆసుపత్రులకు తరలించారు. సంవత్సరం క్రితం ఇదే ప్రాంతంలో ఓ కుక్క 10 మంది పై దాడి చేసిన సంఘటన మరువక ముందే మరో సంఘటన చోటు చేసుకోవటంతో స్థానికులు భయాందోళనకు గురవుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కుక్కల బెడద నుండి విముక్తి కల్పించాలని కోరుతున్నారు.

# జాబ్ క్యాలెండర్ విడుదల

టీచర్ రిక్రూట్ మెంట్ కోసం డీఎస్సీ ఎగ్జామ్ ప్రకటించాం. జులై 18న ప్రారంభమై ఆగస్టు 5న ముగియనున్నాయి. 465 సివిల్ అసిస్టెంట్ సర్జన్ ఖాళీల భర్తీకి, ఎంఎన్‌జే క్యాన్సర్ హాస్పిటల్ లో 45 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ జారీ చేశాం. పరీక్షల ప్రిపరేషన్ కు తగినంత సమయం లేదని అభ్యర్థులు కోరడంతో ఆగస్టు నుంచి డిసెంబర్ కు గ్రూప్ 2 ఎగ్జామ్ వాయిదా వేశాం. పరీక్షా తేదీలు ఒకటే కాకుండా, పరీక్షల మధ్య ప్రిపరేషన్ కు సమయం ఉండేలా అన్ని నియామక బోర్డులు ఆ మేరకు చర్యలు తీసుకుంటున్నాయని' అసెంబ్లీలో భట్టి విక్రమార్క ప్రకటించారు.

### గత ప్రభుత్వ హయాంలో పేపర్ల లీక్, ఎగ్జామ్ రద్దు

'గత ప్రభుత్వం నిర్వహించిన నియామక పరీక్షల పేపర్లు లీకయ్యాయి, పేపర్ల అమ్మకంతో పరీక్షలు రద్దయ్యాయి. పేపర్ లీక్ కారణంగా 2023 మార్చి 17న తొలిసారి గ్రూప్ 1 ఎగ్జామ్ రద్దయింది. అభ్యర్థుల బయో మెట్రిక్ తీసుకోని కారణంగా హైకోర్టులో రెండోసారి ఎగ్జామ్ రద్దు అయింది. ప్రస్తుతం ఇందిరమ్మ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో నిరుద్యోగుల సమస్యలకు పరిష్కారం చూపిస్తున్నాం. రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ ను ప్రక్షాళన చేసి, కొత్త చైర్మన్ ను నియమించి వరుసగా పోస్టుల భర్తీని పూర్తి చేశాం. పాత నోటిఫికేషన్లను రద్దు చేసి కొత్త నోటిఫికేషన్లు విడుదల చేసి, ఎగ్జామ్స్ సజావుగా నిర్వహించి ఫలితాలు ప్రకటిస్తున్నామని' భట్టి విక్రమార్క తన ప్రసంగంలో పేర్కొన్నారు.

# నాపై ఈడీ దాడులకు సిద్ధమయ్యారు

పద్మవ్యూహంలో అభిమన్యుడిని ట్రాప్ చేసారని చెబుతూ నేడు క్రవ్యూహంలో ఉన్న పరిస్థితులు అంటూ రాహుల్ కీలక వ్యాఖ్యలు చేసారు. దేశం చక్రవ్యూహంలో చిక్కుకుపోయిందన్నారు. దేశంలో భయానక వాతావరణ ఉందన్న రాహుల్ ప్రధాని మోదీ పైన సంచలన వ్యాఖ్యలుతో విరుచుకుపడ్డారు. అభిమన్యుడు ఏ చక్రవ్యూహంలో చిక్కుకున్నాడో ఇప్పుడు దేశ ప్రజలు అలాగే చిక్కుకున్నారని వ్యాఖ్యానించారు.మహాభారత చక్రవ్యూహాన్ని ఆరుగురు నియంత్రిస్తే ఇప్పటి చక్రవ్యూహాన్ని ఆరుగురు నియంత్రిస్తున్నారంటూ రాహుల్ చెప్పుకొచ్చారు. ఈ ఆరుగురితో మంత్రులు, రైతులు, ఓటర్లు, కార్మికులు అందరూ భయపడుతున్నారని వ్యాఖ్యానించారు. చక్రవ్యూహం పై తాను అధ్యయనం చేసానని పేర్కొన్నారు. 21వ శాతాబ్దంలో కొత్త చక్రవ్యూహం వచ్చిందన్నారు. అది కమలం ఆకారంలో ఉందని ప్రధాని మోదీ తన ఛాతీ పైన కమలం ధరించారని రాహుల్ చెప్పుకొచ్చారు. ఈ వ్యాఖ్యల పైన బీజేపీ నుంచి అభ్యంతరం వ్యక్తం అయింది. ఇక, ఇప్పుడు తనపై దాడి చేసేందుకు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ప్లాన్ చేస్తోందని రాహుల్ గాంధీ అన్నారు. ఈ విషయాన్ని ఆ సంస్థలో పనిచేస్తున్న కొందరు తనకు ఆ సమాచారాన్ని చేరవేసినట్లు చెప్పారు. పార్లమెంట్‌లో బీజేపీపై చక్రవ్యూహం విమర్శలు చేసినందుకు ఈడీతో సోదాలో చేయాలన్న ఆలోచనలో కేంద్రం ఉన్నట్లు ఆయన ఆరోపించారు. అయితే ఈడీ తనిఖీలను ఎదుర్కొనేందుకు రిక్త హస్తాలతో ఎదురుచూస్తున్నట్లు రాహుల్ చెప్పారు. చక్రవ్యూహంపై తన ప్రసంగాన్ని ఒక్కరిలో ఇద్దరు నచ్చలేదన్నారు. అయితే ఆ చక్రవ్యూహాన్ని ఇండియా కూటమి బద్దలు కొట్టనున్నట్లు చెప్పారు.

# పెట్టుబడులతో వచ్చే సంస్థలకే భూ కేటాయింపులు

జరిగిన సీఆర్డీఏ అథారిటీ సమావేశంలో చంద్రబాబు ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. దీంతో రాజధాని అమరావతి పరిధిలోకి బాపట్ల, పల్నాడు ప్రాంతాలు కూడా చేరనున్నాయి. 2014లో టీడీపీ ప్రభుత్వం విజయవాడ, గుంటూరును కలుపుతూ రాజధానికి ప్రణాళిక రూపొందించింది. అయితే వైసీపీ ప్రభుత్వంలో జరిగిన జిల్లాల విభజనలో గుంటూరు జిల్లా నుంచి కొత్తగా బాపట్ల, పల్నాడును జిల్లాలను ఏర్పాటు చేశారు. దీంతో పాటుగా 8352,69 చదరపు కిలోమీటర్లుగా ఉన్న రాజధాని పరిధిని 6993.24చదరపు కిలోమీటర్లుకు తగ్గించింది. అయితే శుక్రవారం సీఆర్డీఏ అధికారులతో సమావేశం అయిన చంద్రబాబు రాజధాని పరిధిని పెంచాలని నిర్ణయించారు. గతంలో ఎంత నిర్ణయించామో అంతే కొనసాగించాలని సూచించారు. దీంతో పల్నాడు, బాపట్ల ప్రాంతాలు రాజధాని పరిధిలోకి రానున్నాయి. దీంతో అమరావతి రాజధాని పరిధి పెరగనుంది. మరోవైపు ఈ సమావేశంలో 12 అంశాలపై చర్చ జరిగింది. రాజధాని ప్రాంతంలో గతంలో 130 సంస్థలకు జరిగిన భూ కేటాయింపులపై చంద్రబాబు చర్చించారు. భూమి కేటాయించిన సంస్థల అభిప్రాయాలను తెలుసుకుని, పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపే సంస్థలకు మాత్రమే అవకాశం ఇవ్వాలని చంద్రబాబు సీఆర్డీఏ అధికారులను ఆదేశించారు. అలాగే భూములు పొందిన సంస్థలు ఎన్ని రోజుల్లో నిర్మాణాలు జరపాలనే దానిపై చర్చించారు. భూములు పొందిన సంస్థలు తమ కార్యాలయాలను ఏర్పాటు చేసేందుకు మరో రెండేళ్లు గడువు ఇస్తూ నిర్ణయం తీసుకున్నారు. దేశవ్యాప్తంగా ఉన్న టాప్ టెన్ పాఠశాలలు, కాలేజీలు, ఆస్పత్రులు అమరావతిలో ఏర్పాటు అయ్యేలా చూడాలని అధికారులకు చంద్రబాబు సూచించారు. అలాగే అమరావతిని అనుసంధానం చేసేలా కృష్ణా నదిపై ఆరు ఐకానిక్ బ్రిడ్జిలు కూడా నిర్మించేలా ప్రణాళిక రచిస్తున్నట్లు మంత్రి నారాయణ చెప్పారు. వీటితో పాటుగా 9 థీమ్ నగరాల నిర్మాణం కొనసాగుతుందని అన్నారు. రాజధాని నిర్మాణం కోసం సీఆర్డీఏలోకి 778 మంది ఉద్యోగులను తీసుకుంటామన్న నారాయణ 32 మంది కన్సల్టెంట్లను కూడా నియమించుకుంటామని చెప్పారు. మంగళగిరి మున్సిపల్ కార్పొరేషన్‌లోకి కలిపిన నాలుగు గ్రామాలను కూడా అమరావతి రాజధాని పరిధిలోకి తీసుకుంటామని నారాయణ వెల్లడించారు. మరోవైపు రాజధాని నిర్మాణం కోసం సింగపూర్ ప్రభుత్వంతో తిరిగి మాట్లాడాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు మంత్రి నారాయణ తెలిపారు. ఇప్పటికే పూర్తైన నిర్మాణాలకు సంబంధించి ఐఐటీ నిపుణులు ఇచ్చే నివేదికల ఆధారంగా ముందుకెళ్తామని చెప్పారు. హైవేకి సీడ్ యాక్సిస్ రోడ్డు అనుసంధానం చేస్తామని, రాజధాని పరిధి చివరి వరకూ నాలుగు లైన్ల కరకట్ట రోడ్డు ఉంటుందని వివరించారు. రాజధానిలో ఇన్నర్ రింగ్ రోడ్డు, అవుటర్ రింగ్ రోడ్డుతో పాటుగా వెస్ట్రన్ బైపాస్ ఉంటుందన్నారు.

# కేటీఆర్, హరీశ్ రావు సహా బీఆర్‌ఎస్ నేతల అరెస్ట్

అడిగితే రెండు నిమిషాలు కూడా టైమ్ ఇవ్వలేదన్నారు. నాలుగు పేపర్ల మీద ఇష్టం వచ్చింది రాసుకొచ్చి జాబ్ క్యాలెండర్ అంటున్నారని విమర్శించారు. తెలంగాణ శాసనసభ దుశ్శాసనసభగా మారిందని ధ్వజమెత్తారు. "నిరుద్యోగులను రెచ్చగొట్టి కాంగ్రెస్ గెలిచింది. అధికారంలోకి వచ్చాక జాబ్ క్యాలెండర్ ఇస్తామని ప్రకటనలు చేశారు. రాహుల్ గాంధీ 2 లక్షల ఉద్యోగాలు ఇస్తానన్నావు ఎక్కడ? రేవంత్‌రెడ్డి కొత్తగా ఎన్ని ఉద్యోగాలు ఇచ్చారు. రాహుల్‌గాంధీ, రేవంత్‌రెడ్డి అశోక్‌నగర్‌కు వస్తే యువత తన్ని తరిమేస్తుంది. మభ్యపెట్టి ఎక్కవ రోజులు ప్రభుత్వాన్ని నడపలేరు. మీరిచ్చిన జాబ్ క్యాలెండర్ బోగస్ అని మీకు తెలుసు. యువతను కాంగ్రెస్ మోసం చేస్తోంది. తెలంగాణ యువత తరపున పోరాడుతుంటే మమ్మల్ని తిడుతున్నారు. అనర్హత వేటు ఎదుర్కొంటున్న వ్యక్తికి మైక్ ఇచ్చి తిట్టించారు" అని కేటీఆర్ మండిపడ్డారు.

# ధరణి ఇక నుంచి భూమాత

మండిపడ్డారు. 18 లక్షల ఎకరాల భూమిని పక్కకు పెట్టారని అలా ఎందుకు చేయాల్సి వచ్చిందని ఆయన ప్రశ్నించారు.

### సింగపూర్ కంపెనీకి తెలంగాణ భూముల తాకట్టు

2014 లో కేసీఆర్ ధరణి తెచ్చారు అప్పట్నుంచి కొండ నాలుక కి మందు వేస్తే ఉన్న నాలిక పోయినట్టు ఉన్దారు. భూసంస్కరణలకు నాటి ప్రధాని ఇందిరాగాంధీ శ్రీకారం చుట్టారని భూ సంస్కరణలతో అనేక విషయాలు అనుసంధానమై ఉన్నాయన్నారు. ప్రధానిగా ఉన్నప్పుడు పీవీ కూడా భూ సంస్కరణలు చేపట్టారని గుర్తు చేశారు. ధరణి నీ ఐఎల్ ఎఫ్ కంపెనీకి అప్పగించారంచారని.. అది దివాలా తీసిన కంపెనీ అన్నారు. ఆ కంపెనీ సింగపూర్ కంపెనీలతో ఒప్పందం కుదుర్చుకున్నారని సింగపూర్ కంపెనీ కి తెలంగాణ భూములు తాకట్టు పెట్టారని పొంగులేటి ఆరోపించారు. ధరణి తో గుంట భూమి కూడా అమ్ముకోలేని పరిస్థితి వచ్చిందని ఆరోపించారు.

### ధరణి పోర్టల్ రద్దు కాంగ్రెస్ ఎన్నికల హామీ

ధరణి పోర్టల్ రద్దు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీ. అధికారంలో రాగానే ధరణి సమస్యలపై అధ్యయనం కోసం కమిటీనీ ఏర్పాటు చేసింది. ఆ కమిటీ ఇటీవల కొన్ని సిఫారసులు చేసినట్లుగా తెలుస్తోంది. ఆ సిఫారసుల మేరకు ధరణి పోర్టల్ భూమాతగా మార్చి సమస్యలన్నింటినీ పరిష్కరించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

# అమరావతిలో ఐఐటీ నిపుణులు

సాగాయి. ఆపై 2019 ఎన్నికల్లో నెగ్గి అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం మూడు రాజధానుల నిర్ణయంతో అమరావతిలో నిర్మాణాలు మధ్యలోనే నిలిచిపోయాయి. కొన్ని శంకుస్థాపన జరిగినా, అక్కడే పనులు నిలిచిపోయాయి. ఏపీలో మళ్లీ చంద్రబాబు ప్రభుత్వం రావడంతో అమరావతి నిర్మాణాలపై ఫోకస్ చేసింది. వాటిని పరిశీలించేందుకు కూటమి ప్రభుత్వం ఐఐటీ ఇంజినీర్లతో అధ్యయనం చేపిస్తోంది. చంద్రబాబు గత ప్రభుత్వంలో ప్రారంభమై 2019 నుంచి మధ్యలో నిలిచిపోయిన నిర్మాణాల పరిస్థితిని అధ్యయనం చేసేందుకు ఐఐటి నిపుణులు అమరావతికి వచ్చారు. మధ్యలోనే నిలిచిపోయిన నిర్మాణాల పటిష్టత, ఇతర టెక్నికల్ విషయాలను ఐఐటి ఇంజినీర్లు పరిశీలించి రిపోర్ట్ సమర్పించనున్నారు. హైకోర్టును, సెక్రటేరియట్, హెచ్ వోడి కార్యాలయాల టవర్లను ఐకానిక్ కట్టడాలుగా నిర్మించేలా నాటి టీడీపీ సర్కార్ పనులు మొదలు పెట్టింది. అయితే కొన్ని నిర్మాణాలు మధ్యలో ఉండగా, కొన్ని పునాదుల దశలోనే ఆగిపోయాయి. ఇటీవల ఏపీలో చంద్రబాబు సీఎం అయ్యాక అమరావతి నిర్మాణాలు పట్టాలెక్కనున్నాయి. నిర్మాణాలు నిలిచిపోయిన అమరావతి కట్టడాల సామర్థ్యాన్ని పరిశీలించే బాధ్యతను ఏపీ ప్రభుత్వం ఐఐటీ మద్రాస్ కు అప్పగించింది. ఇక మంత్రులు, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీల క్వార్టర్ల నాణ్యతను, ఐఏఎస్ అధికారుల నివాసాలు అంచనా వేసే బాధ్యతను రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాద్ ఐఐటీకి అప్పగించింది. ఐఐటీ హైదరాబాద్, ఐఐటీ మద్రాస్ ల నుంచి ఇద్దరేసి ఇంజినీర్ల బృందాలు శుక్రవారం (ఆగస్టు 2న) అమరావతికి వచ్చాయి. ఐఐటీ టీమ్స్ 2 రోజులపాటు అమరావతిలో పర్యటిస్తాయి. గతంలో చేపట్టి, మధ్యలోనే నిలిచిన ఆయా కట్టడాలను పరిశీలించి, వాటి సామర్థ్యం, నాణ్యతపై రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక అందించనున్నాయి. రాజధాని అమరావతి పర్యటనలో భాగంగా సీఆర్డీయే అధికారులతో రెండు బృందాల్లోని ఐఐటీ ఇంజినీర్లు విడివిడిగా సమావేశమై పలు అంశాలపై చర్చిస్తారు.

# చంద్రబాబు, వైఎస్సార్ హైదరాబాద్

అభివృద్ధికి కృషి చేశారు
చేస్తున్నాం.

### హైదరాబాద్‌కు జలాలు తెచ్చింది కాంగ్రెస్

హైదరాబాద్ లో నాళాలు ఆక్రమణ చేయాలంటేనే గుండెల్లో గుబులు పుట్టే వ్యవస్థను తీసుకువస్తాం. నగర ప్రజల ఇబ్బందులు తొలగించాలని ప్రణాళికలు రూపొందిస్తున్నాం. హైదరాబాద్ సిటీకి కాంగ్రెస్ ప్రభుత్వం 1965లో మంజీరా జలాలు, 1982 సింగూరు జలాలు, 2004లో కృష్ణా ఫేజ్–1, అదే విధంగా 2008 కృష్ణా ఫేజ్–2 ద్వారా తాగునీరు అందించింది. కృష్ణా ఫెజ్–3 90శాతం పనులు 2014లో కాంగ్రెస్ పూర్తి చేసింది. కానీ 2015లో తామే తెచ్చినట్లు టీఆర్ఎస్ నేతలు ప్రచారం చేసుకున్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వాలు చేసిన అభివృద్ధిని తామే చేసినట్లు ప్రచారం చేసుకున్నారు. హైదరాబాద్ నగరాన్ని మంచి ప్రణాళికతో అభివృద్ధి చేయబోతున్నాం. ఎక్కువ వర్షం పడినపుడు రోడ్లపై నీళ్లు నిలవకుండా డిజైన్ చేయాలని అధికారులకు సూచించాం. 141 ప్రాంతాలను గుర్తించి డిజాస్టర్ మేనేజ్ మెంట్ సిబ్బందిని అప్రమత్తం చేసేలా చర్యలు చేపట్టాం. బీఆరెస్ నేతలు హత్యలు, అత్యాచారాలు జరుగుతున్నాయంటూ పదే పదే కాంగ్రెస్ ప్రభుత్వంపై నిందలు వేసే ప్రయత్నం చేస్తున్నారు. కానీ బీఆర్ఎస్ హయాంలో సంతోష్ నగర్ సింగరేణి కాలనీలో గంజాయి మత్తులో బాలికను రేప్ చేస్తే కనీసం ఆ కుటుంబాన్ని పరామర్శించిన పాపాన పోలేదు. దిశ ఘటనలో ఆ కుటుంబాన్ని సైతం పరామర్శించ లేదు. మొయినాబాద్ దగ్గర టీఆరెస్ నాయకుడు రేప్, మర్డర్ చేస్తే చర్యలు తీసుకోలేదు' అని రేవంత్ రెడ్డి ప్రసంగించారు. మిరాలం చెరువుపై 2.6కి.మీ సస్పెన్షన్ బ్రిడ్జి నిర్మిస్తాం, లండన్ ఐ లాంటి టవర్ ను మిరాలం చెరువులో నిర్మిస్తామని రేవంత్ అన్నారు.

### బీజేపీ కలిసి వస్తే అభివృద్ధి

'హైదరాబాద్ నగర అభివృద్ధికి అందరి సలహాలు తీసుకోవాలని భావిస్తున్నాం. బీజేపీ ఎమ్మెల్యేలు మాతో కలిసి రండి. రాష్ట్రానికి కేంద్రం నుంచి రావాల్సిన అనుమతులు, నిధులను ఉమ్మడిగా అడిగి తెచ్చుకుందాం. తెలంగాణను, హైదరాబాద్ నగరాన్ని కలిసి అభివృద్ధి చేసుకుందాం. గత ప్రభుత్వం తమ కోసమే ప్రగతి భవన్, ఆఫీసు కోసం సచివాలయం నిర్మించింది కానీ ప్రజల కోసం కాదు. అభివృద్ధి కోసం కలసి పనిచేద్దామని చెప్పినా, తన పాత్ర మిత్రుడికి కోపం వస్తుందని కిషన్ రెడ్డి ముందుకు రాలేదు' అన్నారు.

# రెండుగా గ్రేటర్ విభజన

ఇదే విషయం గురించి ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డికి వివరించగా రెండు కార్పొరేషన్ల ఏర్పాటు వైపు ఆయన మొగ్గు చూపినట్టు సమాచారం. ముంబయి నగరం మొత్తం రెండు కార్పొరేషన్లుగా ఉండటం వల్లే అభివృద్ధి సాధ్యమైందన్న భావన వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లోనూ ఆస్థాయి అభివృద్ధి జరగాలంటే రెండు కార్పొరేషన్లు ఉండాలని, దీనికి అనుగుణంగా ప్రణాళిక సిద్ధం చేయాలని అధికారులను ముఖ్యమంత్రి కోరారు. గురువారం జరిగిన క్యాబినెట్ సమావేశంలో కూడా ఇది చర్చకు వచ్చినట్లు అధికారులు వెల్లడించారు. ఇంతకు ముందు జరిగిన మంత్రివర్గ భేటీలోనూ జీహెచ్‌ఎంసీలో శివారు ప్రాంతాల విలీనంపై చర్చ జరిగింది."రాజధానికి ఔటర్ రింగు రోడ్డు హద్దు కావాలి దాని లోపలున్న 2,100 చ.కి.మీ భూభాగాన్ని గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్, గ్రేటర్ సికింద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌గా విభజిద్దాం రాబోయే గ్రేటర్ నగరాల కోసం డివిజన్ల నుంచి పునర్విభజన ప్రక్రియను చేపట్టాల్సి ఉంటుంది హైడ్రాలోని కిందిస్థాయి అధికారి డివిజన్‌కు, తర్వాతి హోదాలోని వారు సర్కిళ్లు, జోన్లకు ఇంఛార్జులుగా బాధ్యత వహిస్తారు అదే మాదిరి కొత్త గ్రేటర్ నగరాల పరిపాలన వ్యవస్థ నిర్మాణం జరగాలి అందువల్ల హైడ్రా నిర్మాణం విషయంలో జాగ్రత్తగా వ్యవహరించాలి"అని అధికారులకు ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు. ఓఆర్‌ఆర్ లోపలి జీహెచ్‌ఎంసీతోపాటు 7 కార్పొరేషన్లు, 20 మున్సిపాలిటీలు, 33 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. వీటితో పాటు కంటోన్మెంట్ బోర్డు, ఇతర సంస్థలు ఉన్నాయి. ఓఆర్‌ఆర్, వెలుపల ఉన్న మరో 10 పంచాయతీలనూ జీహెచ్‌ఎంసీలో విలీనం చేయాలని మున్సిపల్ శాఖ ప్రతిపాదనలు సిద్ధం చేసింది.ముందుగా ఇప్పటికే గ్రామ పంచాయతీల కాలపరిమితి ముగియడంతో వాటిని సమీపంలోని మున్సిపాల్టీలు, మున్సిపల్ కార్పొరేషన్లలో విలీనం చేస్తారు. వచ్చే ఏడాది జనవరితో వీటి కాలపరిమితి ముగియనుండగా వాటిని జీహెచ్‌ఎంసీలో కలుపుతారు. విలీనానికి వీల్లేని గ్రామాలను ప్రత్యేక మున్సిపాలిటీలుగా గుర్తిస్తారు. చివరకు. జీహెచ్‌ఎంసీని రెండుగా విభజించి గ్రేటర్ కార్పొరేషన్లను ప్రభుత్వం ప్రకటిస్తుంది. ఔటర్ వరకు బల్దియా విస్తరిస్తే హెచ్‌ఎండీఏ పరిధి మరింత పెరగనుంది. ఇప్పటికే ఆర్‌ఆర్‌ఆర్‌లోని కొన్ని ప్రాంతాలు హెచ్‌ఎండీఏ కింద ఉన్నాయి. ఇక మీదట అక్కడ మిగతా ప్రాంతాల వరకు హెచ్‌ఎండీఏను విస్తరించనున్నారు. దీంతో హెచ్‌ఎండీఏ జోన్ల సంఖ్య కూడా రెండింతలు పెరుగుతుంది.

# ఎన్టీఏకు సుప్రీం చివాట్లు

నిర్వహణలో గందరగోళాన్ని నివారించి. ఈ తరహా ఘటనలు పునరావృతం కాకుండా లోపాలను సరిదిద్దుకోవాలని సూచించింది. విద్యార్థుల ప్రయోజనాలకు సంబంధించిన అంశంలో ఇలాంటి పొరపాట్లు చోటుచేసుకోవడం సరికాదని వ్యాఖ్యానించింది. "నీట్ పేపర్ లీకేజీలో ఎలాంటి వ్యవస్థీకృత ఉల్లంఘనలు జరగలేదు పరీక్ష విశ్వసనీయతను దెబ్బతీసేలా విస్తృత స్థాయిలో లీక్ కాలేదు. ఇది కేవలం ఝార?ండ్‌లోని హజారీబాగ్, బిహార్‌లోని పట్నా వరకే పరిమితమైంది దానిపై సీబీఐ దర్యాప్తు కొనసాగుతోంది అందుకే మేం పరీక్షను రద్దుచేసి రీటెస్ట్ నిర్వహించాలని ఆదేశించలేదు.

కానీ, నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీలో కొన్ని లోపాలు ఉన్నాయి విద్యార్థుల ప్రయోజనాలకు సంబంధించిన అంశంలో ఇటువంటివి గందరగోళం చోటుచేసుకోవడం సరికాదు ఈ సమస్యను కేంద్రం వెంటనే పరిష్కరించాలి భవిష్యత్తులో ఇలాంటివి జరగకుండా చూసుకోవాల్సిన బాధ్యత ఎన్టీఏదే" అని సీజేఐ ధర్మాసనం స్పష్టం చేసింది.ఈ సందర్భంగా ఎన్టీఏ పనితీరు, పరీక్షల్లో సంస్కరణల కోసం ఏర్పాటుచేసిన ఇస్రో మాజీ చీఫ్ కె.రాధాకృష్ణన్ నేతృత్వంలోని కమిటీకి సుప్రీంకోర్టు పలు సూచనలు చేసింది.

ఈ కమిటీని మరింత విస్తరించాలని, పరీక్షా విధానంలో లోపాలను సరిదిద్దడానికి అవసరమైన చర్యలపై సెప్టెంబరు 30లోగా నివేదికను అందజేయాలని ఆదేశించింది. పరీక్ష నిర్వహణ వ్యవస్థను బలోపేతం చేసేందుకు అంతర్జాతీయ సాంకేతిక సంస్థల సహకారం తీసుకోవాలని తెలిపింది, కమిటీ నివేదిక అందిన తర్వాత అందులోని సిఫార్సుల అమలుపై రెండు వారాల్లోగా నిర్ణయం తీసుకోవాలని కేంద్రాన్ని ధర్మాసనం ఆదేశించింది.

ఈ ఏడాది మే 5న దేశవ్యాప్తంగా 4,750 కేంద్రాల్లోని నిర్వహించిన నీట్ పరీక్షకు దాదాపు 24 లక్షల మంది విద్యార్థులు హాజరయ్యారు. అయితే, ఎన్నడూ లేనివిధంగా ఈసారి 67 మందికి మొదటి ర్యాంకు, కొన్ని కేంద్రాల్లో పరీక్ష రాసిన విద్యార్థులకు ఎక్కువ మార్కులు రావడం, 1567 మంది గ్రేస్ మార్కులు ఇవ్వడంతో పలు అనుమానాలు వ్యక్తమయ్యాయి. దీంతో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు రోడ్లపైకి వచ్చి ఆందోళనలు చేపట్టారు. దేశవ్యాప్తంగా పేపర్ లీకేజీ అంశంపై తీవ్ర దుమారం రేగింది. పలువురు సుప్రీంకోర్టును ఆశ్రయించి, పరీక్షను రద్దుచేయాలని కోరారు. వీటిపై విచారణ జరిపిన కోర్టు నీట్ రీటెస్ట్ అవసరం లేదని పేర్కొంది. మళ్లీ పరీక్ష పెడితే 24 లక్షల మంది ఇబ్బంది పడతారని కోర్టు అభిప్రాయపడింది.

# ఒంటి గంట వరకు దుకాణాలు ఓపెన్

మద్యం దుకాణాలు, బార్లు తప్ప మిగతా అన్నింటికీ ఒంటి గంట వరకు వ్యాపారాలు చేసుకునేందుకు పూర్తి అనుమతులు ఇస్తున్నట్టు సభలో సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. మద్యం విషయంలో మాత్రం తాను కొంచెం కఠినంగానూ, వ్యతిరేకంగానూ ఉంటానని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఎంత ఎక్కువసేపు వైన్స్ తెరిచి ఉంటే జనాలు అంత ఎక్కువగా తాగుతారని వివరించారు. అందుకే మద్యం దుకాణాలు తప్ప మిగతా ఏ దుకాణాలైనా, హొటళ్లు రెస్టారెంట్లయినా తమ వ్యాపారాలు కొనసాగించుకోవచ్చని సీఎం రేవంత్ రెడ్డి క్లారిటీ ఇచ్చారు. హైదరాబాద్, రాచకొండ, సైబరాబాద్ పరిధిలో మద్యం దుకాణాలు తప్ప మిగతా అన్ని షాపులు తెరుకోడానికి పర్మిషన్ ఇస్తున్నామని ఇప్పటికే పోలీసులతో మాట్లాడినట్టు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. హైదరాబాద్‌లోని చాలా ప్రాంతాల్లో ప్రధానంగా పాత బస్తీ ఏరియాల్లో 11 గంటలకే పోలీసులు వచ్చి షెట్టర్లు మూసేయాలంటూ వ్యాపారస్తులను ఒత్తిడి చేస్తున్నట్టు ఎంఐఎం ఎమ్మెల్యేలు సభ దృష్టికి తీసుకొచ్చారు. ఈ అంశంపై స్పందించిన సీఎం రేవంత్ రెడ్డి రాత్రి ఒంటివరకు వ్యాపారాలు చేసుకోవచ్చని ఫుల్ పర్మిషన్ ఇచ్చేశారు. దీంతో హైదరాబాద్‌లో నైట్ లైఫ్ మళ్లీ షురూ కానుంది. ప్రస్తుతం 11 గంటల వరకే మద్యం దుకాణాలకు పర్మిషన్ ఉన్న సంగతి తెలిసిందే. దీంతో 11 గంటలకే పోలీసులు వచ్చి దుకాణాలు, హొటళ్లు, పాన్ షాపులు బంద్ చేస్తున్నట్టు ఆరోపణలు వస్తున్నాయి. కాగా హైదరాబాద్ నగరంలోని పలు ప్రాంతాల్లో రాత్రి పూట ఎక్కువగా టిఫిన్ సెంటర్లు, పాన్ షాపులు, కొన్ని ఫేమస్ రెస్టారెంట్లు తెరిచే ఉండటం గమనార్హం. అయితే ఎన్నో ఏళ్లుగా కొన్ని ఫేమస్ రెస్టారెంట్లు, హొటళ్లు రాత్రి పూట తెరిచే ఉంటుండగా వాటికి ప్రజాధరణ కూడా ఎక్కువగానే ఉంటుంది. ముఖ్యంగా యూసఫ్ గూడ బస్తీ లాంటి ప్రాంతాలు రాత్రి పూట టిఫిన్లకు బాగా ఫేమస్. ఇక సైబరాబాద్ ఏరియాల్లోనూ రాత్రి పూట ఎక్కువ సంఖ్యలో టిఫిన్ సెంటర్లు తమ వ్యాపారాలు నిర్వహిస్తుంటాయి.

# శాంతించిన గోదావరి ప్రారంభమైన అంతరాష్ట్ర రాకపోకలు



వాజేడు (ప్రశ్న న్యూస్) భారీ వర్షాలు గోదావరి వరదల కారణంగా గత 20 రోజులుగా రాకపోకలు స్తంభించిపోయిన, ములుగు జిల్లా వాజేడు మండలం టేకులగూడెం వద్ద జాతీయ రహదారి గురువారం నుండి గోదావరి వరద నీరు తగ్గిపోవడంతో, రాకపోకలు కొనసాగుతున్నాయి, సుమారు రెండు వారాలకు పైగా వాగు గుండా గోదావరి వరద నీరు చొచ్చుకు వచ్చి ,ఎన్హెచ్ 163 రహదారిని ముంచేతివేసింది.ఫలితంగా వరంగల్, ఎటునాగారం వాజేడు మీదుగా ఛత్తీస్గఢ్, బీజాపూర్, మహారాష్ట్ర తదితర అంతర్రాష్ట్ర రవాణా రోజుల తరబడి నిలిచిపోయింది.వాగు కు ఇరువైపులా కిలోమీటర్ల పొడవున భారీ కంటైనర్లు, లారీలు, ఇతర వాహనాలు స్తంభించిపోయాయి. వాహనాల డ్రైవర్లు రెండు వారాలకు పైగా రహదారి పైనే ఉండి తిండి దొరక్క, వంట సామాగ్రి దొరక్క, నానా కష్టాలు పడ్డారు. అయితే గురువారం ఉదయం రెండు అడుగులు పైగా లోతు ఉన్న రహదారి పైనుండి వాహనాలకు అనుమతించారు. సాయంత్రాని కల్లా రహదారిపై పూర్తిగా వరదనీరు తొలగిపోవడంతో, అంతర్ రాష్ట్ర రవాణా వాహనదారులు ఆనందం వ్యక్తం చేస్తూ, శుక్రవారం ఉదయం నుండి రాకపోకలు రద్దీగా సాగిస్తున్నాయి. చత్తీస్గడ్ ఇతర ప్రాంతాల నుండి అత్యవసర సమయాల్లో వైద్యశాలలకు, ఆసుపత్రులకు వెళ్ళు పేషెంట్లు వాహనాల రాకపోకలు వరదల కారణంగా నిలిచిపోవడంతో తీవ్ర ఇబ్బందు పడ్డారు. అయితే ప్రతి ఏడాది వర్షాకాలం, గోదావరి వరదలు సమయంలో టేకులు గూడెం వద్ద పడవ ను ఏర్పాటు చేయాలని, ఉభయ రాష్ట్రాల ప్రజలు, ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు.

## ఉప్పల్ లిటిల్ ఫ్లవర్ స్కూల్ 2వ తరగతి విద్యార్థినిపై
# 9వ తరగతి విద్యార్థి లైంగిక యత్నం




హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)ఉప్పల్ లిటిల్ ఫ్లవర్ స్కూల్ 2వ తరగతి విద్యార్థినిపై 9వ తరగతి విద్యార్థి లైంగిక యత్నం, విషయం తెలుసుకున్న బిజెపి నాయకులు బిజెపి చిల్కానగర్ డివిజన్ అధ్యక్షులు గోనె శ్రీకాంత్ స్కూల్ వద్దకు చేరుకుని వివరాలు తెలుకునే ప్రయత్నం చేశారు. స్కూల్ యాజమాన్యం స్పందించడం లేదని గోనె శ్రీకాంత్ అన్నారు. బిజెపి నాయకులు మాట్లాడుతూ స్కూల్ యాజమాన్యం విషయం బయటకు రానీయకుండా చూస్తున్నారని స్కూల్ గుర్తింపు రద్దు చేయాలని భాధితులకు న్యాయం చేయాలని నిందితులను కఠినంగా శిక్షించాలని విద్య బుద్దులు నేర్పిలసిన పాఠశాలలో ఇలాంటి సంఘటన జరగడం నిజంగా సిగ్గచేటుని ఇంత దారుణం జరుగుతుంటే స్కూల్ సిబ్బంది ఎక్కడ ఉన్నారని విధ్యార్ధులకు విలువలు నేర్పిలసిన గురువులు ఏం చేస్తున్నారని అసలు ఉప్పల్ లిటిల్ ఫ్లవర్ స్కూల్ లో ఏం జరుగుతుందోనని బిజెపి నాయకులు మండిపడ్డారు. పోలీసుల లోపలికి అనుమతించక పోవడంతో ధర్నా నిర్వహిస్తున్న బిజెపి చిల్కానగర్ డివిజన్ అధ్యక్షులు గోనె శ్రీకాంత్ ముదిరాజ్ ఉప్పల్ డివిజన్ అధ్యక్షులు రెడ్డిగారి దేవేందర్ రెడ్డి, జిల్లా బిజెపి నాయకులు సింగారం కార్తీక్, జూలూరి శ్రీధర్ గుప్తా ఇతర బిజెపి నాయకులను అరెస్టు చేసి ఉప్పల్ పోలీసు స్టేషన్ కు తరలించారు.

# మట్టి మిద్దె కూలిపోయి నలుగురు మృతి

**నంద్యాల** చాగలమర్రి మండలం చిన్న వంగలి గ్రామం నందు పాత మట్టి మిద్దె గురువారం అర్ధరాత్రి కూలి పడి ఇంటిలో నిద్రిస్తున్న నలుగురు మృతి చెందడం జరిగింది. మరణించిన వారిలో గురు శేఖర్ రెడ్డి(45), దస్తగిరమ్మ (38), ఇద్దరు కుమార్తెలు పవిత్ర(16), గురు లక్ష్మి (8) మరణించడం జరిగింది. శుక్రవారం తెల్లవారుజామున గమనించిన స్థానికులు హుటా హుటినా శిథిలాలను తొలగించి మృతదేహాలను వెలికి తీయడం జరిగింది. ఒకే కుటుంబంలో ఒకేసారి నలుగురు మృతి చెందడంతో విషాదఛాయలు అలుము కున్నాయి. తల్లిదండ్రులకు ముగ్గురు ఆడపిల్లలు ఉండగా వారిలో రెండవ అమ్మాయి ప్రసన్న పొద్దుటూరు ఉషోదయ పాఠశాలలో విద్యనభ్యసిస్తుంది. ఆళ్లగడ్డ సీఐ హనుమంత నాయక్, ఎస్ఐ రమణయ్య జరిగిన సంఘటన స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసుకుని మరణించిన వారిని పోస్టుమార్టం నిమిత్తం ఆళ్లగడ్డ ప్రభుత్వ వైద్యశాలకు తరలించడం జరిగింది.



# విజయ్ దేవరకొండ చిత్రం వచ్చే ఏడాదికి విడుదల



విజయ్ దేవరకొండ హీరోగా గౌతమ్ తిన్ననూరి తెరకెక్కిస్తున్న చిత్రం 'వీడీ 12' నుంచి పోస్టర్ వచ్చి నెలలు గడిచిపోవడంతో అప్‌డేట్ కోసం అభిమానులు ఎదురుచూస్తున్నారు. తాజాగా దీనికి సంబంధించిన అప్‌డేట్‌ను చిత్రబృందం పంచుకుంది. మూవీ విడుదల తేదీని ప్రకటిస్తూ నిర్మాత ఓ పోస్టర్ షేర్ చేశారు. ప్రపంచవ్యాప్తంగా వచ్చే ఏడాది మార్చి 28న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకురానున్నట్లు తెలిపారు. 7 ఏళ్లుగా గౌతమ్ తిన్ననూరితో కలిసి వర్క్ చేయడం ఎంతో ఆనందంగా ఉంది. ఆయనపై నమ్మకంతో చెబుతున్నాను.. ఈసారి మళ్లీ రౌడీ హీరో విజయ్ దేవరకొండను పవర్‌ఫుల్ పాత్రలో చూడబోతున్నారు. ఆగస్టులోనే దీని టైటిల్‌ను ప్రకటిస్తాం అని పేర్కొన్నారు. 'విధి పిలిచింది.. రక్తపాతం ఎదురుచూస్తోంది.. కొత్త రాజు ఉద్భవిస్తాడు' అనే క్యాప్షన్‌ను పంచుకున్నారు. పస్తుతం దీని షూటింగ్ శ్రీలంకలో శరవేగంగా జరుగుతోంది. ఇటీవల ఈ చిత్రీకరణకు సంబంధించిన కొన్ని ఫొటోలు లీక్ కాగా.. నిర్మాణసంస్థ స్పందించింది.

డియర్ రౌడీ ఫ్యాన్స్.. మీకు మంచి థియేట్రికల్ ఎక్స్‌పీరియన్స్ అందించేందుకు టీమ్ ఎంతో కష్టపడుతోంది. 60 శాతం చిత్రీకరణ పూర్తయింది. లీక్ అయిన ఫొటోను షేర్ చేయొద్దని విజ్ఞప్తి చేసింది. ఇందులో విజయ్‌దేవరకొండ పోలీస్ అధికారి పాత్రలో కనిపించనున్నారు. సితార ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై రానున్న ఈ చిత్రానికి అనిరుధ్ సంగీతం అందిస్తున్నారు.

## ఉలఝ్‌తో ముందుకొచ్చిన జాన్వీ

బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ శుక్రవారం ఉలఝ్ చిత్రంతో ప్రేక్షకుల ముందుకొచ్చింది. ఈ సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా ఆమె వరుస ఇంటర్వ్యూలతో బిజీగా ఉన్నారు. తాజాగా ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో తన కెరీర్, కథల ఎంపికపై ఆసక్తికర వ్యాఖ్యాలు చేశారు. 'కెరీర్‌ను మార్చే అవకాశమైనా.. జుట్టు లేకుండా కనిపించే పాత్రను అంగీకరించను అన్నారు. 'ఎలాంటి పాత్రలో నటించకూడదని నిర్ణయించుకున్నారు?' అని యాంకర్ అడగ్గా జాన్వీ స్పందించారు. హెయిర్ లేకుండా నటించాల్సి వస్తే నేనెప్పుడూ సున్నితంగా తిరస్కరిస్తా. ఎంత కష్టమైన పాత్రైనా చేస్తాను కానీ జుట్టు లేకుండా కనిపించేందుకు ఇష్టపడను. 'ఉలఝ్'లోని పాత్ర కోసం దర్శకుడు నా హెయిర్‌ను కొంత కట్ చేయాలని సూచించారు. అందుకు నేను ఆయనతో గొడవపడ్డా నా తొలి సినిమా 'ధడక్' కోసం జుట్టు కత్తిరించుకున్నా. 'ఎందుకిలా చేశావ్?' అంటూ మా అమ్మ అరిచింది. ఏ రోల్ కోసమైనా హెయిర్ కట్ చేసుకోవద్దని చెప్పింది. నా జుట్టంటే ఆమెకు అంత ఇష్టం. మూడ్రోజులకోసారి ఆయిల్ రాసి మసాజ్ చేస్తది. అమ్మ కారణంగానే హెయిర్ కట్ చేసుకోను' అని అంది జాన్వీకపూర్. గుల్షన్ , జాన్వీకపూర్, రోషన్ మాథ్యు కలిసి నటించిన చిత్రమిది. దేశభక్తి కథాంశంతో ఇండియన్ ఫారిన్ సర్వీసెస్ నేపథ్యంలో సాగే థ్రిల్లర్‌గా రూపొందింది. జాతీయ అవార్డు గ్రహీత సుధాన్ను సరియా దర్శకత్వం వహించారు. ప్రస్తుతం ఆమె తెలుగులో దేవర చిత్రంలో నటిస్తోంది. రెండు పార్టులుగా ఈ చిత్రం తెరకెక్కనుంది. తదుపరి రామ్‌చరణ్, సానా బుచ్చిబాబు కాంబోలో తెరకెక్కే చిత్రంలో ఆమె అవకాశం అందుకుంది.

## దర్శకధీరుడు రాజమౌళిపై డాక్యుమెంటరీ

దర్శకధీరుడు ఎస్.ఎస్.రాజమౌళిపై ప్రముఖ ఓటీటీ సంస్థ నెట్‌ఫ్లిక్స్ రూపొందించిన డాక్యుమెంటరీ విడుదలైంది. 'మోడ్రన్ మాస్టర్స్' పేరుతో తీసుకొచ్చిన ఈ డాక్యుమెంటరీ తెలుగు, తమిళ, హిందీ, ఇంగ్లీష్ భాషల్లో స్ట్రీమింగ్ అవుతోంది. ఇందుకు సంబంధించిన ప్రోమోను నెట్‌ఫ్లిక్స్ పంచుకుంది. అందులో టాలీవుడ్, బాలీవుడ్, హాలీవుడ్ సినీ ప్రముఖులు రాజమౌళిపై వారి అభిప్రాయాలను పంచుకున్నారు. ఎన్టీఆర్, రామ్‌చరణ్, ప్రభాస్‌లతో పాటు హాలీవుడ్ ప్రముఖ దర్శకుడు జేమ్స్ కామెరూన్, బాలీవుడ్ ప్రముఖుడు కరణ్ జోహార్‌లు కూడా వారి అభిప్రాయాన్ని తెలియజేశారు.



## అక్షయ్ ఖేల్‌ఖేల్‌మే ట్రైలర్ విడుదల

బాలీవుడ్ నటుడు అక్షయ్ కుమార్, తాప్సీ పన్ను ప్రధాన పాత్రల్లో వస్తున్న తాజా చిత్రం 'ఖేల్ ఖేల్ మే'. ఈ సినిమాకు ముదస్సర్ అజీజ్ దర్శకత్వం వహిస్తున్నాడు. కామెడీ , ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా వస్తున్న ఈ చిత్రంలో వాణి కపూర్, అమ్మీ విర్క్, ఆదిత్య సీల్, ప్రగ్యా జైస్వాల్, ఫర్దీన్ ఖాన్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ సినిమాను ఇండిపెండెన్స్ కానుకగా విడుదల చేయనున్నట్లు చిత్రబృందం ప్రకటించిన విషయం తెలిసిందే. విడుదల తేదీ దగ్గర పడటంతో మూవీ నుంచి ట్రైలర్‌ను విడుదల చేశారు మేకర్స్. ఈ ట్రైలర్ చూస్తే.. తమిళంలో హిట్ అయిన లవ్ టూడే సినిమా స్టోరీ కాన్సెప్ట్‌తో ఈ మూవీ రాబోతున్నట్లు తెలుస్తుంది. అక్షయ్ కుమార్, తాప్సీ, వాణి కపూర్ అంతా ఫ్రెండ్స్. ఒక పార్టీలో వీళ్లందరు కలుసుకోని ఒక గేమ్ ఆడదాం అనుకుంటారు. ఇంతకీ ఆ గేమ్ ఏంటి అంటే.. అందరు తమ ఫోన్స్ అన్ లాక్ చేసి చూపించాలి. అయితే ఆ ఫోన్స్‌లో ఏం ఉంది అనేది తెలియాలంటే సినిమా చూడాల్సిందే. ప్రస్తుతం జనరేషన్‌లో మొబైల్స్‌కి అలవాటు పడిన జనాలు ఏం చేస్తున్నారు. ఏం చూస్తున్నారు అనే స్టోరీతో కామెడీ ఎంటర్‌టైనర్‌గా రాబోతున్నట్లు తెలుస్తుంది.




## ఓటిటిలోకి ప్రియదర్శి డార్లింగ్





ప్రియదర్శి, నభా నటేష్ లీడ్ రోల్స్‌లో నటించిన యూనిక్ రొమాంటిక్ కామెడీ ఎంటర్ టైనర్ 'డార్లింగ్'. జూలై 19న ప్రపంచ వ్యాప్తంగా విడుదలైన ఈ చిత్రం మిశ్రమ స్పందనను తెచ్చుకుంది. ఇప్పుడు ఈ మూవీ డిజిటల్ స్ట్రీమింగ్‌కు సిద్ధమైంది. కథ విషయానికి వస్తే.. ఒక ట్రావెల్ ఏజెన్సీలో పని చేసే రాఘవకు పెళ్లి చేసుకొని హనీమూన్‌కు పారిస్ వెళ్లాలని కలలు కంటూ ఉంటాడు. ఈక్రమంలో ఒకటి రెండు సంబంధాలు పెళ్లి వరకు వచ్చి డిప్రెషన్‌లోకి వెళతాడు. అలాంటి సమయంలో ఆనంది (నభ నటేష్) పరిచయం అవడం, వివాహం చేసుకోవడం జరిగి పోతాయి. తీరా అసలువిషయం అప్పుడే మొదలవుతుంది. ఆనందికి మల్టిపుల్ పర్సనాలిటీ డిజార్డర్ అనే వ్యాధి ఉన్నట్లు తెలుస్తుంది. దీంతో ఆమె ఏ నిమిషం ఎలా ఉంటుంది, ఎలా ప్రవర్తిస్తుందనే విషయం అసలు అంతుచిక్కదు. ఈ నేపథ్యంలో రాఘవ ఆనందితో ఎలా కాపురం చేశాడు, హనీమూన్ కల తీరిందా లేక ఇద్దరూ విడిపోయారా? అసలు ఆనంది ఎవరు, ఆమె నేపథ్యం ఏంటి? ఆమె గతం గురించి తెలిసిన రాఘవ చివరికి ఏమి చేశాడు? అనే ఆసక్తికరమైన కథకథనాల చుట్టూ సినిమా సాగుతూ నవ్వులు పూయిస్తుంది. ఇప్పుడు ఈ చిత్రాన్ని నెల రోజులలోనే ఈ నెల 13వ తేదీ నుంచి డిస్నీ ప్లస్ హాట్ స్టార్ ఓటీటీలో స్ట్రీమింగ్‌కు తీసుకు వస్తున్నారు. సో ఎవరైతే థియేటర్లలో మిస్సయ్యారో ఇక ఇంట్లోనే కుటుంబంతో కలిసి చూసి ఆనందించండి.

# "శ్రీ"మంతునికి "ఫ్రూట్ పంచ్" ఇచ్చిన తెలంగాణ సర్కార్

## - సార్ సర్వీస్లో సంపాదనే ధ్యేయంగా విధులు..?

- నాలుగు యార్డుల్లో నట్టేట ముంచిన వైనం
- నయవంచనకు కేరాఫ్ అడ్రస్ గా మారి,అవినీతి,అక్రమాలుకు పాల్పడుతున్న అధికారి.?
- వ్యవసాయ శాఖలో సంపాదనే లక్ష్యంగా పని చేస్తుంది ఎవరు.?
- సంబంధిత అధికారిపై ఫిర్యాదు చేస్తే ఆధారాలు ఉన్నాయా అంటూ ప్రశ్నలు, టైం వేస్ట్ చేసుకోవద్దంటూ ఉచిత సలహాలు
- రైతు పేరుతో రాబందుల్లా దోచుకుంటుంది ఎవరు.?
- ఏడు పదులు దాటిన ట్రైడర్ డైరెక్టర్ ఆఫ్ విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారికి ఫిర్యాదు
- ఏ క్షణమైనా ఏసిబి దాడిలు జరగోచ్చు.? ప్రధాన కార్యాలయంలో ఉన్న పెద్దలకు తప్పవా తిప్పలు.?
- వ్యవసాయ శాఖలో కలుపు మొక్కలు నాటుతుంది ఎవరా పెద్దధికారులు? కలుపును చూసి కంటతడి పెడుతుంది ఎంతమంది


GOVERNMENT OF TELANGANA
ABSTRACT

Agriculture and Cooperation Department – Agricultural Marketing Department – Agricultural Market Committee Service – Lifting of ban on Transfers – Transfers and Postings of Selection Grade Secretaries – Orders – Issued.

AGRICULTURE & COOPERATION (MKT.I) DEPARTMENT

G.O.Rt.No.596 Dated:31.07.2024.
Read the following:

1. G.O.Ms.No. 80, Finance (HRM.I) dept., Dt:03.07.24.
2. G.O.Ms.No.85, Fin(HRM-I) Dept., Dt:20.07.2024
3. From the Director of Agricultural Marketing, Hyderabad Lr No.Estt/AMC (State)/313-1/2024, Dt:30.07.2024.

<<<0>>>

ORDER:-

In pursuance of the orders issued in the reference 1st & 2nd read above and in the circumstances reported by the Director of Agricultural Marketing in the letter 3rd read above, Government hereby issue the transfers and postings of the following Selection Grade Secretaries with immediate effect:

1. Sri E.Venkatesham, Selection Grade Secretary, AMC, Gaddiannaram is transferred and posted as Selection Grade Secretary, AMC, Miryalaguda, Nalgonda District, in the vacancy arisen due to transfer of Sri K.Sridhar.
2. Sri G.Reddy, Selection Grade Secretary, AMC, Jammikunta is transferred and posted as Selection Grade Secretary, AMC, Narsampet, Warangal District in the vacancy arisen due to transfer of Sri P.Prasad Rao, Deputy Director of Marketing.
3. Sri L.Srinivas, Selection Grade Secretary, AMC, Bowenpally is transferred and posted as Selection Grade Secretary, AMC, Gaddiannaram, Ranga Reddy District, in the vacancy arisen due to transfer of Sri E.Venkatesham.
4. Sri K.Sridhar, Selection Grade Secretary, AMC, Miryalaguda is transferred and posted as Selection Grade Secretary, AMC, Huzurnagar, Suryapet District, in the vacancy arisen due to transfer of Sri R.Mallesham.
5. Sri B.Venkatesh Rahul, Selection Grade Secretary, AMC, Suryapet is transferred and posted as Selection Grade Secretary, AMC, Kodad, Suryapet District, duly relieving Sri P. Ashok, Secretary Grade-II from FAC.
6. Sri R.Mallesham, Selection Grade Secretary, AMC, Huzurnagar is transferred and posted as Selection Grade Secretary, AMC, Jammikunta, Karimnagar District in the vacancy arisen due to transfer of Sri G.Reddy.
7. Sri M.Venkanna, Selection Grade Secretary, AMC, Adilabad is transferred and posted as Selection Grade Secretary, AMC, Bowenpally, Hyderabad District. in the vacancy arisen due to transfer of Sri L.Srinivas.

PTO



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత అన్ని శాఖల్లో గతంలో కన్న స్వరాష్ట్రంలో ముఖ్య శాఖల్లో మార్పులతో పాటు అభివృద్ధి చోటు చేసుకోవాలని ఎందరో మహానుభావులు ఆశాభావం వ్యక్తంచేశారు.కానీ వారి ఆశలు అడవి కాసిన వెన్నలలా మారాయి.2014 జూన్ 02 తారీఖున నూతనంగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రం ఇక సమస్యలు పారద్రోలి,అందరి జీవితాల్లో వెలుగులు నింపేందుకు పాలకులు తీసుకునే నిర్ణయాల వల్ల ఆధారపడి ఉంటాయని, నీళ్ళు, నియమాలు, నిధులు అభివృద్ధితో దేశంలోనే నెంబర్ వన్ రాష్ట్రంగా తెలంగాణ అవ్వాలని భావిస్తుంటే, సర్కారు మాత్రం నీళ్ళు, అభివృద్ధి ఓకే ,నియమాలకు నీళ్ళు వదిలి నిరుద్యోగులకు నిలువెత్తు శూన్యాన్ని చిరునామాగా మార్చారు. సందట్లో సడెమియలా కొన్ని శాఖల్లో ఉన్నత అధికారులు కింది స్థాయి అధికారులను, సిబ్బందిని అడ్డం పెట్టుకొని విచ్చలవిడిగా రాజ్యం మేలుతున్నారు.ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రంలో వ్యవసాయ శాఖలో రైతులకు బిఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేసి చరిత్ర సృష్టించారు.కానీ అదే శాఖలో విధులు నిర్వహిస్తున్న ఉన్నత అధికారుల్లో ఒకరు ఓ కలుపు మొక్కకి నేను నీకు అండగా ఉన్నానని అభయం ఇవ్వడంతో రెచ్చి పోయిన "ఉన్నత శ్రేణి అధికారి " ఆ రక్షణనే ఈరోజు ఫ్రూట్ పంచ్ చేతికందింది.సాధరణంగా ఉన్నత అధికారుల సర్వీస్ ట్రాక్ బట్టి పోస్టింగ్స్ ఇస్తారు.ఏ మాత్రం అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న, కోర్టు వివాదాల్లో ఉన్న అధికారులకు ముఖ్యమైన బాధ్యతలు అప్పజేప్పారు.

కానీ వ్యవసాయ శాఖలో మాత్రం సీన్ రివర్స్ లో ఉంటుంది అనడానికి మొన్న జరిగిన బదిలీలే ఉదాహరణ.? హైదరాబాద్ జంట నగరాల్లో పేరు ప్రఖ్యాతులు పొందిన మార్కెట్ లో ఒకటైనది "ఫ్రూట్ మార్కెట్"అంత పెద్ద మార్కెట్ యార్డుకి సార్ బదిలీ పై సర్వత్రా చర్చనీయాంశంగా మారాయి.ఏదేమైనా డైరెక్టర్ ఆఫ్ మార్కెటింగ్ లో అధికారులకు"గ్రేడ్ వన్ అధికారి నచ్చితే చాలు పూల బుట్టలో పడినట్లే.పాపం కష్టపడే రైతు కంటికి కనపడడుసరుకు అమ్మే కమీషన్ ఏజెంట్ కు కన్నీళ్లు తప్పవు.

## సార్ సో హాట్ గురూ..?

"సో వాట్ ఐ యాం 70 ప్లేస్": పటాన్ చెరువు మార్కెట్ యార్డులో గత కొంత కాలంగా కమీషన్ ఏజెంట్లను,ట్రైడర్స్ ని ఇబ్బందులకు గురి చేసింది ఎవరు..? పటాన్ చెరువు మార్కెట్ సెక్రటరీ లంచాలతో ముచ్చెముటలు పూట్టిస్తున్నరని ఆవేదన వ్యక్తం చేస్తున్న కమీషన్ ఏజెంట్లు, గ్రేన్ మర్చెంట్స్.యార్డులో విధులు నిర్వహించాల్సిన అధికారి "విధులు మరిచి నిధుల వేటలో పటాన్ చెరువు మార్కెట్ యార్డు ఉన్నత శ్రేణి అధికారి"అంటూ డైరెక్టర్ ఆఫ్ మార్కెటింగ్ ఉన్నత అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకునే నాథుడే లేడని ఏడు పదులు దాటిన ఓ భరతీయునీ ఆవేదన.పాపం పది మంది కోసం ఆ పెద్దాయన వ్యవసాయ శాఖలో ఉన్న ప్రతి అధికారికి తనమోర పెట్టుకున్న ప్రయోజనం శూన్యం.అయిన కూడా పట్టు వదలని విక్రమార్కుడు లాగా సంబంధింత శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకి కలిసి పటాన్ చెరువు మార్కెట్ యార్డులో జరుగుతున్న అవినీతి అక్రమాలపై లేఖ అందజేశారు.అనంతంలో అవినీతి పడగలేత్తుతే నీతికి చోటే ది అంటూ లోలోన కుమిలిపోయిన ఆ పెద్దాయన.చివరిగా డైరెక్టర్ ఆఫ్ విజిలెన్స్, ఏసిబి (ఐపిఎస్)అధికారి సి.వి.ఆనంద్ కి మార్కెట్లో జరుగుతున్న అవినీతి పై ఫిర్యాదు చేశారు.తెలంగాణ రాష్ట్రంలో ఏడు పదులు దాటిన ఓ భరతీయునీ పోరాటానికి వ్యవసాయ శాఖ ఇచ్చిన బహుమతి ఆ అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న అధికారికి కీలకమైన పదవి.

## ప్రశ్నిస్తున్న తెలంగాణ సమాజం

రాష్ట్రంలో వందలకి పైగా ఉన్న మార్కెట్ యార్డులు.అన్నింటికి మోండి చెయ్యి చూపిస్తూ, ఆయన ఇలాకాలో ఉన్న "ఖమ్మం మార్కెట్ యార్డు" మోడల్ మార్కెట్ యార్డుగా తీర్చిదిద్దాలనే ఆలోచనతో నూటయాభై కోట్ల రూపాయలు మంజూరు చేసుకున్న వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అంటున్నారు పలువురు.? రాష్ట్రంలో ఉన్న ముఖ్యమైన మార్కెట్ యార్డులో దీర్ఘ కాలిక సమస్యలు ఉన్నాయి వాటిని యుద్ధప్రాతిపదికన వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సందర్శించాలని మార్కెట్ అసోసియేషన్లు డిమాండ్ చేస్తున్నారు. అలాగే "ఖమ్మం మార్కెట్ యార్డుకు"150" కోట్ల రూపాయలు మంజూరు పై ఉన్న చిత్తశుద్ధి, శాఖ అధికారుల పనితీరు పై కూడా ఉంటే రైతులు, కమీషన్ ఏజెంట్లు తలరాతలు మారుతాయని పలువురు ఆశాభావం వ్యక్తంచేశారు. ఏదేమైనా ఖమ్మం మార్కెట్ యార్డులో కమీషన్ ఏజెంట్లకు ప్రత్యేక అభినందనలు తెలిపారు పలువురు.

# దానం కా ధమ్కీ

- అసెంబ్లీలో సహనం కోల్పోయిన దానం నాగేందర్
- సభలో బూతులు మాట్లాడుతూ బీఆర్ఎస్ సభ్యులకు వార్నింగులు
- రికార్డులను పరిశీలించిన తర్వాత తొలిగిస్తామన్న స్పీకర్



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు జోరుగా సాగుతున్నాయి. బడ్జెట్ సమావేశాల నేపథ్యంలో రేవంత్ రెడ్డి సర్కార్ పలు కీలక ప్రకటనలు చేస్తుండగా మరోవైపు అధికార ప్రతిపక్షాల మధ్య మాటల యుద్ధం నడుస్తోంది. సీఎం రేవంత్ రెడ్డితో పాటు మంత్రులు గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై ఆరోపణలు చేస్తుండగా వాటిని గులాబీ పార్టీ ఎమ్మెల్యేలు అంతే ధీటుగా సమాధానం చెప్పేందుకు ప్రయత్నిస్తున్నారు. ఈ క్రమంలో బీఆర్ఎస్ సభ్యులకు, ప్రభుత్వ పెద్దలకు మధ్య మాటల తూటాలు పేలుతున్నాయి. అవి కొన్నిసార్లు పరిధి దాటి పోతున్నాయి. అన్ పార్లమెంటరీ పదాలు అని ఉండటంతో అసెంబ్లీలో ఏవి పడితే అవి వాడొచ్చు అనుకుంటున్నారో ఏమో కానీ బయట వీధుల్లో మాట్లాడే బాషను సభలో వాడుతుండటం శోచనీయం. సమావేశాల్లో అందరు సభ్యులు మాట్లాడే క్రమంలో ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్‌కు కూడా అవకాశం రావటంతో ఆయన హైదరాబాద్‌కు చేసిన కేటాయింపులపై ప్రసంగిస్తున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచిన తర్వాత బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరిన దానం నాగేందర్‌ను ప్రతిపక్ష సభ్యులు అడ్డుకున్నారు. ఆయనకు సభలో మాట్లాడే అర్హత లేదంటూ ఆందోళన చేశారు. దీంతో తీవ్ర ఆగ్రహానికి గురైన దానం నాగేందర్ సహనం కోల్పోయి నోటికొచ్చినట్టుగా మాట్లాడారు. కొన్ని సభలో వాడకూడని పదాలు కూడా మాట్లాడారు. సభా సాక్షిగా ప్రతిపక్ష సభ్యులకు ధమ్కీ ఇచ్చారు. "ఏయ్ మూస్కోవోయ్, నీయమ్మ బయట కూడా తిరగనియ్య కొడకా మిమ్మల్ని, ఏమనుకుంటున్నార్రా మీరు నీయామ్మ ఏయ్ తోలు తీస్తా కొడకా ఒక్కొక్కరిది, తోలు తీస్తా ఒక్కొక్కనిది చెప్తున్నా ఏం అరేయ్ బయట కూడా తిరగనియ్యా చెప్తున్నా నిన్ను" అంటూ సభలో సహనం కోల్పోయి రెచ్చిపోయారు దానం నాగేందర్. ఇదిలా ఉంటే సభాపతి మాత్రం దానం నాగేందర్‌ను ఏమాత్రం నివారించకుండా అలాంటి పదాలు మాట్లాడొద్దని హెచ్చరించకుండా ప్రతిపక్ష నేతలను ఆగమన్నట్టుగా సైగలు మాత్రం చేశారు. పక్కనున్న సిబ్బంది సైగలు చేసినప్పటికీ గుర్తించలేకపోయారు. దానం నాగేందర్ వాడిన పదాలపై ప్రతిపక్ష నేతలు తీవ్ర అభ్యతరం వ్యక్తం చేయటంతో ప్రభుత్వ పెద్దలు స్పీకర్‌కు చిట్టీలు పంపించారు. అప్పుడు కానీ పరిస్థితి అర్థం చేసుకున్న స్పీకర్ దానం నాగేందర్ చేసిన వ్యాఖ్యలపై స్పందించారు. అది కూడా దానం నాగేందర్ సభలో అన్ పార్లమెంటరీ పదాలు వాడి ఉంటే రికార్డులను పరిశీలించి తొలిగిస్తామంటూ చాలా సున్నితంగా చెప్పారు. ఈ ముచ్చట చెప్పే క్రమంలోనూ నీయమ్మా అనే పదం అన్ పార్లమెంటరీ పదం కాదని హైదరాబాద్‌లో చాలా కామన్ అంటూ దానం నాగేందర్ తనను తాను సమర్థించుకునే ప్రయత్నం చేయటం విడ్డూరమే.

# ఆర్టీసీ ఉద్యోగుల పరిస్థితి ఏంటి.?

**ప్రభుత్వాలు మారినా ఆర్టీసి ఉద్యోగుల పరిస్థితి మారేనా.?**

**కార్పొరేషన్ ఉద్యోగుల లేక ప్రభుత్వ ఉద్యోగులా.?**

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ ఆర్టీసీ ఉద్యోగుల పరిస్థితి అత్యంత దారుణంగా తయారైందని ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తాము కార్పొరేషన్ ఉద్యోగులమా.? లేక ప్రభుత్వ ఉద్యోగులమా అంటూ మదన పడుతున్నారు. అయితే ప్రభుత్వ ఉద్యోగులు అయితే తెల్ల రేషన్ కార్డ్ వంటి తదితర సదుపాయాలు ఉండవు కాబట్టి కార్పొరేషన్ లో ఉంటే వాటి సౌకర్యం పొందవచ్చు ఇలా అటు ప్రభుత్వ ఉద్యోగులు కాక ఇటు కార్పొరేషన్ ఉద్యోగులు కాక మధ్యలో తమ జీవితం గడుపుతున్నామని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కొత్తగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అయిన తమకు న్యాయం చేస్తుందని చూస్తున్న ఇప్పటివరకు ప్రభుత్వం నుండి ఎలాంటి స్పందన లేకపోవడంతో చాలామంది ఉద్యోగులలో ఆందోళన నెలకొన్నది. ఎన్నికల ముందు కేసీఆర్ ప్రభుత్వం ఆర్టీసీ ఉద్యోగుల ఓట్ల కోసం ఇలా చేశారని అయితే దానిని ఇప్పుడు రేవంత్ ప్రభుత్వం అనుమతిస్తుందా లేకుంటే కార్పొరేషన్ గానే ఉంచుతుందా అన్నదానిపై ఎలాంటి స్పష్టత లేకపోవడంతో ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైన ప్రభుత్వం తమకు స్పష్టమైన హామీ ఇవ్వాలని ఆర్టీసీ ఉద్యోగులు కోరుతున్నారు.

## నీట మునిగిన మా పంట పొలాలకు నష్టపరిహారం చెల్లించండి మహాప్రభో

**అప్పటి జెన్కో డిపార్ట్మెంట్ కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో -16 ఎకరాల పొలంలో నష్టపరిహారం జాబితాలో కేవలం 14 గుంటల భూమి ఉండడం బాధాకరం**

**దళితుల మైనందుకే మాపై చిన్న చూపా అంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్న రైతులు రామాంజనేయులు,శ్రీనివాసులు భీమన్న,గోవిందమ్మ**



ధరూర్ (ప్రశ్న న్యూస్)భీంపురం గ్రామానికి చెందిన మాజీ సర్పంచు రామాంజనేయులు,వారి అన్నదమ్ములు గల పొలం సర్వేనెంబర్ 259/క గల పొలం 16 ఎకరాల పొలం రేకులపల్లి గ్రామ శివారులో ఉన్నది.కృష్ణానది పరివాహక నది కాబట్టి పక్కనే ఉన్న పట్టాదారు రైతులు రామాంజనేయులు వారి అన్నదమ్ములు శ్రీనివాసులు భీమన్న,గోవిందమ్మ లకు చెందిన పట్టా పొలంలో కృష్ణానది నీరు ఎక్కువైన సమయంలో వీరి పంట పొలాలకు చేరుకొనడం జరుగుతుంది.పొలంలో ప్రతి సంవత్సరం ఏ పంట వేసినా గానీ,నీట మునగడం జరుగుతుంది. ఇప్పటికే పొలంలో వరినాట్లు వేయడం చేతికి వస్తుందనుకున్న పంట పొలం వర్షపు నీరు పొలంలోకి చేరుకోవడం వల్ల, పంట పొలాలు గంగలోనే ఈ సమస్యపై జెన్కో అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన గాని,ఇప్పటివరకు స్పందించడం లేదని కలెక్టర్ కి ఆర్డీవో కి వినతి పత్రం అందజేశామని అన్నారు. ఈ సమస్యపై ఇప్పటివరకు వారి నుండి కూడా స్పందన కరువైందని రైతులు రామాంజనేయులు శ్రీనివాసులు భీమన్న గోవిందమ్మ, ఆవేదన వ్యక్తం చేశారు.గతంలో కృష్ణానది పక్కన ఉన్న పొలాలకు జెన్కో డిపార్ట్మెంట్ వారు అప్పటి కాంట్రాక్టర్ రేకులపల్లి హనుమంతు రెడ్డి వారికి కావలసిన పొలాలకు మాత్రమే హద్దురాలను పాతించి, ప్రక్కనే కృష్ణానది పక్కన ఉన్న మా పంట పొలాలకు హద్దురాలు పాతి ఇవ్వకపోవడం బాధాకరమని అన్నారు.ఇప్పటివరకు నష్టపరిహారం జాబితాలో మా పేర్లను నమోదు చేయించి,పంట నష్టపరిహారం అందే విధంగా కలెక్టర్,ఆర్డిఓ చొరవ చూపాలని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా మా పంట పొలాలలో జెన్కో డిపార్ట్మెంట్ తరపున మా పంట పొలాలకు సర్వే చేయించి హద్దురాలను ఏర్పాటు చేసి శాశ్వత పరిష్కారం చేయాలని కోరారు

## అగ్రికల్చర వర్సిటీలో హైకోర్టు వద్దు

**- మరోచోట స్థలం కేటాయించాలి - అసెంబ్లీలో కెటిఆర్ డిమాండ్**

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్):** రాష్ట్రానికి సంబంధించి హైకోర్టు భవనం ఆధునికంగా కడుతామన్న కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం.. కానీ రాజేంద్రనగర్‌లోని వ్యవసాయ విశ్వ విద్యాలయం స్థలంలో కాకుండా మరో చోట కట్టాలని కోరుతున్నామని బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేటీఆర్ పేర్కొన్నారు. ఇందుకోసం మరోచోట స్థలం కేటాయించాలన్నారు. శాసనసభలో సివిల్ కోర్టుల సవరణ బిల్లును శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. ప్రొఫెసర్ జయశంకర్ అగ్రికల్చర్ యూనివర్సిటీ వ్యవసాయ భూముల్లో హైకోర్టు భవనం నిర్మించొద్దని యూనివర్సిటీ విద్యార్థులు నెల రోజుల పాటు ఆందోళన చేశారు. వ్యవసాయ విద్యాలయంలో పరిశోధనల తో ఫీల్డ్ ఎక్సపరిమెంట్ పరిశోధనలు జరగాలి. ఆ పరిశోధనలకు భూమి అవసరం. రాష్ట్ర రైతంగానికి ఉపయోగపడే విధంగా కొత్త వంగడాలు తీసుకురావాలి. కాబట్టి వ్యవసాయ పరిశోధనలు జరగాల్సిన యూనివర్సిటి భూములను తీసుకోవద్దని కోరుతున్నట్లు వెల్లడించారు. అగ్రికల్చర్ వర్సిటీకి చెందిన 100 ఎకరాలు తీసుకుంటామన్న ఆలోచన విరమించుకోవాలి. అక్కడ ప్రొఫెసర్లు, విద్యార్థులు ఆందోళన చేస్తున్నారు. మరో ప్రాంతంలో హైకోర్టు ఏర్పాటు చేయాలని కోరుతున్నాను అని కేటీఆర్ పేర్కొన్నారు.కేంద్ర చట్టాల విషయంలో కర్ణాటక, పశ్చిమ బెంగాల్, తమిళనాడు సీఎంలు ముగ్గురు కూడా తమ తమ రాష్ట్రాల్లో సవరణలు తీసుకోస్తామన్నారు. ఈ చట్టాల ప్రకారం ప్రభుత్వ చర్యలకు వ్యతిరేకంగా నిరాహార దీక్ష చేయడం కూడా నేరం. గతంలో మీ పార్టీ వారు చాలా సార్లు చేశారు. కాబట్టి ఇబ్బందులు జరుగుతాయి. ప్రజాస్వామ్యంలో ప్రజల తరపున ప్రతిపక్షాలు నిరసనలు చేయడం పరిపాటి. కాబట్టి మీరు సవరణలు తీసుకోస్తారో లేదో చెప్పాలని కేటీఆర్ ప్రశ్నించారు. సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో పౌర హక్కుల సంఘం వారు సభ పెట్టుకుంటామంటే పోలీసులు అనుమతి ఇవ్వడం లేదు. ఏ చట్టం ఉపయోగించి నిరాకరించరో తెలియడం లేదు. అలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలి. సోషల్ మీడియాలో పోస్టులు పెడితే డిలీట్ చేయమని ఒత్తిళ్లు వస్తున్నాయి. అనధికారిక ఒత్తిడి, బలప్రయోగం చేయడం సరికాదు. దీన్ని కూడా ప్రభుత్వం ఆలోచించాలి. చట్టాలను దుర్వినియోగం చేసే పరిస్థితి రాకూడదన్నారు కేటీఆర్.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588